

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
బుధవారం | 29 నవంబర్ 2023 | www.navatelangana.com

కేంద్రంలో క్రిమినల్ ప్రభుత్వం

- నీతిబాహ్య చర్యలకు పాల్పడుతోంది..
- తెలంగాణ సాధనలో కేసీఆర్ కపట నిరాహారదీక్ష



06లో...

ప్రజా సమస్యలపై పోరాడే శక్తులను అసెంబ్లీకి పంపండి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్



07లో...

2023 అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టం మంగళవారంతో ముగిసింది. వీధుల్లో మైకుల హోరు, ఇంటింటి ప్రచారం, పాటల సందడి, రోడ్ షోలు, కార్నర్ మీటింగులు ముగిశాయి. ఇక ఓటర్లను ఎలాగైనా తమ వైపునకు మళ్లించుకునేందుకు అన్ని పార్టీలు ఇప్పటికే తమ వంతు ప్రయత్నాలు చేశాయి. మిగిలిన కొద్ది గంటల సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అభ్యర్థులు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులంతా తమ స్వస్థలాలకు వెళ్లాల్సి ఉంటుంది. మంగళవారం సాయంత్రం నుంచే 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది. 48 గంటల పాటు మద్యం షాపులను సైతం మూసేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది.



ముగిసిన కీలక ఘట్టం

- ఇక అంతా నిశ్శబ్దం
- 48 గంటల పాటు మద్యం షాపుల బంద్
- బయటి నేతలంతా స్వస్థలాలకు వెళ్లాల్సిందే
- అమల్లో 144 సెక్షన్ :
- పోలీసుల కవాతు
- ఎన్నికల ప్రశాంతతకు సహకరించాలి : డీఎస్పీ

నవతెలంగాణ-ఇల్లందు

30వ తేదీ సాయంత్రం 4 వరకు సైలెంట్ పీరియడ్‌లో టీవీ, సోషల్ మీడియాలో ప్రకటనలకు అనుమతి లేదు. పత్రికల్లో వేసే ప్రకటనలకు ఎంసీఎంసీ (మోడల్ కోడ్ మీడియా కమిటీ) ముందస్తు అనుమతి పొంది ఉండాలని ఎన్నికల అధికారులు వెల్లడించారు. నియోజకవర్గాల్లో పోలింగ్ కోసం ఎన్నికల అధికారులు చర్యలు చేపట్టారు. మొత్తం ఓటర్లు 2,14,522. ఐదు మండలాల్లో పోలింగ్ కేంద్రాలు 241. ఒక్కో పోలింగ్ కేంద్రంలో రెండు బ్యాలెట్ యూనిట్ల చొప్పున 482. పోటీ చేస్తున్న అభ్యర్థులు 20 మంది కాగా నోటా తో కలిపి బ్యాలెట్ లో 21 సంఖ్య ఉంటుంది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించారు. అదనపు బలగాలను మోహరించారు. పట్టణంలో మంగళవారం సాయంత్రం పోలీసులు కవాతు నిర్వహించారు. నియోజకవర్గంలోని ముఖ్య గ్రామాలు మండల కేంద్రాలు పట్టణ కేంద్రాలలో సీసీ కెమెరాలు అమర్చి నిరంతర నిఘా చేపట్టారు. డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధన ప్రకారం రాజకీయ పార్టీల ప్రచారాలు ముగిసినందున ఎవరు కుడా ఎటువంటి ప్రచారం చేయకూడదు. ప్రచార వాహనాలు నడపకూడదన్నారు. అతిక్రమిస్తే కేసులు నమోదు అవుతాయన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ముగ్గురు కానీ అంతకంటే ఎక్కువ మంది కానీ గూమిగుడి ఉన్నట్లు కేసులు నమోదవుతాయన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

కారు గుర్తుకు ఓట్లేసి మరోసారి ఆశీర్వదించండి

- మరింత సేవ చేసే అవకాశం కల్పించండి
- 20 వేల మెజార్టీతో గెలుస్తా
- బీఆర్ఎస్ పాలేరు అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి

5లో...


నీతి నిజాయితీగా పరిపాలించిన ఘనత సీపీఐ(ఎం)దే

- నిజాయితీపరుడు యర్రా శ్రీకాంత్‌కు ప్రజలు స్వచ్ఛందంగా ఓటేయండి
- సీపీఐ(ఎం) రాష్ట్ర నేత పోతినేని, నున్నా నాగేశ్వరావు

5లో...







అసెంబ్లీలో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం ఉండాలి

- ప్రజల పక్షాన నిజాయితీగా సీపీఐ(ఎం) పోరాటం చేస్తుంది
- ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలి
- సీపీఐ(ఎం) వైరా అభ్యర్థి భూక్యా వీరభద్రం



నవతెలంగాణ-వైరాటౌన్

నిరుపేద కుటుంబంలో పుట్టిన కామ్రేడ్ భూక్యా వీరభద్రం విద్యార్థి దశ నుంచి ఎర్ర జెండా పట్టి సిపిఐ(ఎం) సిద్ధాంతం, ఆశయాల సాధన కోసం నిరంతరం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యల పైన నికరంగా నిలబడి పోరాటం చేస్తున్నారు. ప్రజా ఉద్యమాల్లో కేసులు, నిర్బంధాలకు భయపడకుండా నిజాయితీ, నిబద్ధతతో గిరిజనులు, రైతులు, ప్రజలందరి సమస్యలపైన, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపైన అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. 2018 ఎన్నికల్లో సిపిఐ(ఎం) అభ్యర్థిగా వైరా అసెంబ్లీ నుంచి పోటీ చేసి ఒక్క రూపాయి, ఒక్క కోటర్ సీసా పంచకుండా సుమారు 12వేల ఓట్లు సాధించారు. ప్రస్తుత ఎన్నికల్లో సిపిఐ(ఎం) వైరా అసెంబ్లీ అభ్యర్థిగా రెండోవ సారి పోటీ చేస్తున్న భూక్యా వీరభద్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా నవతెలంగాణతో మాట్లాడారు. భూక్యా వీరభద్రం మాటల్లోనే

మీరు సిపిఐ(ఎం)లో చేపట్టిన బాధ్యతలు ఏమిటీ..?

1999 నుండి 2002 వరకు ఎస్ఎఫ్ఐ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా, సిపిఐ(ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ సభ్యునిగా పనిచేశాను. 2003 నుండి 2008 వరకు గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులుగా పని చేశాను. 2009 నుండి నేటి వరకు గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్నాను. 2008 నుండి సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ సభ్యునిగా కొనసాగుతూ ప్రస్తుతం ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యునిగా, వైరా నియోజకవర్గం పార్టీ ఇన్చార్జి, పోడు భూముల పరిరక్షణ కమిటీ కన్వీనర్ బాధ్యతలు నిర్వహిస్తున్నాను.

మీరు చేసిన ప్రజా ఉద్యమాలు, సాధించిన విజయాలు ఏమిటీ?

బంజారా పోరుబాట పాదయాత్ర 60 రోజులపాటు 500 తండాల్లో 1261 కిలోమీటర్లు చేశాను. 2007లో కొణిజర్ల మండలంలో చేసిన పోడు ఉద్యమం వలన గిరిజన పేదలకు వందల ఎకరాల భూములు దక్కాయి. టిఆర్ఎస్ ప్రభుత్వం పోడు భూములపై చేస్తున్న దౌర్జన్యానికి వ్యతిరేకంగా 10 రోజులపాటు మండుటెండలో 250 కిలోమీటర్లు పోడు భూముల పరిరక్షణ పాదయాత్ర చేశాను. గిరిజనులకు బ్యాంకు రుణాల కోసం ప్రత్యేక ఉద్యమం చేపట్టి ఏన్కూరు, కారేపల్లి, జూలూరుపాడు, కొణిజర్ల మండలాలలో వందలాది రైతులకు బ్యాంకు రుణాలు ఇప్పించాను. పోడు రైతుల పొలికేక సభలు, రహదారుల దిగ్బంధం చేసి టిఆర్ఎస్ ప్రభుత్వం మెడలు వంచి 4000 మంది పోడు రైతులకు హక్కు పత్రాలు ఇప్పించాను. చీమలపాడు ప్రాంతం పోడు రైతులకు ఇల్లందు యూనియన్ బ్యాంక్ రుణాలు ఇవ్వకుండా తిరస్కరిస్తే వందలాది మంది రైతులను సమీకరించి బ్యాంకును ముట్టడించి రుణాలు ఇప్పించాను. వైరా ఆయకట్టు రైతులకు సాగు నీళ్ల కోసం ప్రణాళిక బద్ధంగా ఉద్యమం చేసి నీళ్లు సాధించడంలో భాగస్వామ్యం వహించాను కారేపల్లి పోడు ఉద్యమానికి ప్రత్యక్షంగా నాయకత్వం వహించి పోరాడి పేదల జోలికి రాకుండా ప్రభుత్వం ద్వారా రాతపూర్వకంగా హామీని సాధించాను

మీరు ఎదుర్కొన్న కేసులు - నిర్బంధాలు ఏమిటీ?

2000 విద్యుత్ ఉద్యమంలో 18 రోజులు, 2006 ఇళ్ల స్థలాలు భూ పోరాట ఉద్యమంలో 22 రోజులు వరంగల్ సెంట్రల్ జైల్లో నిర్బంధించారు. 2007-08 మేకాలకుంట, విక్రమ్ నగర్ పోడు ఉద్యమంలో రెండు సార్లు ఖమ్మం జైలులో 30 రోజులు నిర్బంధించారు. 2011-12 విక్రమ్ నగర్, గుబ్బగుర్తి ప్రాంతాలలో పోడు ఉద్యమంలో కాంగ్రెస్ ప్రభుత్వం పిడి యాక్ట్ పెట్టి చర్లపల్లి జైల్లో ఆరు నెలలపాటు నిర్బంధించారు. ఈ సందర్భంగా ఎల్లన్ననగర్ దగ్గర ఫారెస్ట్, పోలీస్, రెవిన్యూ అధికారులు నిర్బంధించి చిత్రహింసలకు గురిచేసి, విష ప్రయోగం ద్వారాచంపే ప్రయత్నం చేశారు. జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే ఎర్రజెండా పట్టి ప్రజా ఉద్యమాలు చేస్తున్నాను.

సీపీఐ(ఎం)కు ఎందుకు ఓట్లు వేయాలి?

నేటి సమాజంలో చట్టసభలలో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం ఉండాల్సిన అవసరం చాలా ఉన్నది. ప్రజల పక్షాన నికరంగా నిలబడి నిజాయితీగా సిపిఐ(ఎం) పోరాటం చేస్తున్నది. అసెంబ్లీలో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం ఉంటేనే ప్రజా సమస్యలు చర్చకు వస్తాయి.ప్రజలకు మరింత ప్రయోజనం కలుగుతుంది. నిత్యం నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై సిపిఐ(ఎం) రాజీలేని పోరాటం చేస్తుంది. కేసులు, నిర్బంధాలు బయటపడకుండా గిరిజనులు, రైతులు, ప్రజలందరి హక్కులు, సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న సిపిఎంకు ఓటు వేయాలని ధైర్యంగా అడిగే హక్కు మాకు ఉన్నది. నిత్యం పోరాటాలు చేస్తూ ప్రజలకు దగ్గరగా ఉండేది మేమే. అవినీతి డబ్బుతో అవకాశవాద రాజకీయాలు చేస్తున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించి సిపిఐ(ఎం) పార్టీని గెలిపించాలి.

నియోజకవర్గంలో ప్రధానంగా మీరు గుర్తించిన సమస్యలు ఏమిటీ?

వైరా నియోజకవర్గంలో పోడు సమస్య అధికంగా ఉన్నది. బిఆర్ఎస్ ప్రభుత్వం 20వేల మందికి పోడు పట్టాలు ఇవ్వాల్సి ఉంటే 4వేల మందికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఇంకా చాలా మందికి పోడు పట్టాలు ఇవ్వాలి. వైరా ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు రెండు పంటలకు సరిపడా సాగునీరు అందించాలి. గోదావరి, కృష్ణా, సాగర్ జలాలు వైరా రిజర్వాయరుకు తీసుకువచ్చి ఆయకట్టును స్థిరీకరించాలి. వైరాలో వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి. ఐదు మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిని పెంచి మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలి. వైరా, కారేపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు నెలకొల్పాలి. వైరా బస్టాండ్ ఆధునీకరణించాలి. వ్యవసాయ పంటలకు సరైన మార్కెటింగ్ సౌకర్యం లేదు. వైరా మున్సిపాలిటీలో సరైన అభివద్ధి లేదు, సరైన డ్రైనేజీ, అంతర్గత రోడ్లు లేవు కూలీలకు ఉపాధి పనులు తీసివేశారు. గురుకుల పాఠశాలలు, కాలేజీల్లో సరైన మౌలిక సౌకర్యాలు లేకుండా అధ్వానంగా ఉన్నాయి. వీటితోపాటు ఇంకా అనేక సమస్యలు రాజ్యమేలుతున్నాయి.

ఎమ్మెల్యేగా ఎన్నికైతే ప్రజలకు ఎలా మంచి చేస్తారు?

ప్రజల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో పేద ప్రజా గొంతుక అవుతాను. బోడేపుడి వారసుడిగా నిజాయితీగా పని చేస్తాను. నీతి, నిజాయితీతో అవినీతిరహితంగా ఆదర్శవంతమైన పరిపాలన అందిస్తాను.ప్రజా సమస్యల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధమ్ము ధైర్యం నాకు ఉంది. ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పనిచేస్తాను, ప్రజలందరి సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో మాట్లాడుతాను. బయట పోరాడుతాను. నిజమైన సంక్షేమం, అభివద్ధి అందిస్తాము. ఉపాధి అవకాశాలు పెంచుతారు. వైరా ప్రాజెక్టు రైతులకు రెండు పంటలకు సాగునీరు అందిస్తాము. చెరువులు, సాగర్ ఆయకట్టును పెంచుతాం. అర్హులందరికీ పోడు పట్టాలు ఇస్తాము. పోడు సాగుదారుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం. ప్రభుత్వ విద్యా, వైద్య సౌకర్యాలను మెరుగుపరుస్తాము.

మీ విజయం సాధ్యమనుకుంటున్నారా?

నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. ప్రజల సమస్యలపై నిస్వార్థంగా నిలబడే సీపీఐ(ఎం)ను గెలిపించాలనే ఆకాంక్ష అన్నివర్గాల ప్రజలలో కనిపిస్తుంది. ఇతర పార్టీలు ప్రలోభాలకు ప్రయత్నిస్తుంటే ప్రజలు మమ్మల్ని ముందుండి నడిపిస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ అపూర్వ స్వాగతం పలుకుతున్నారు. నియోజకవర్గంలో సీపీఎం తప్పకుండా విజయం సాధిస్తుందని సంపూర్ణ విశ్వాసం ఉంది.



కాంగ్రెస్ ప్రభంజనం రాబోతుంది

కాంగ్రెస్ పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనం రాబోతుందని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని కామంచికల్, పడమటితండా, దారేడు, పొలిశెట్టిగూడెం, మద్దివారిగూడెం, ఏదులాపురం, తల్లంపాడు గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. కేసీఆర్ కుటుంబం అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ రాష్ట్ర సంపదను దోచుకుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అవినీతి సొమ్మును కక్కిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. కర్నాటక రాష్ట్రంలో అక్కడ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తుందన్నారు. ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. పాలేరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మిత్రపక్షాలు కలిసి ఐక్యంగా పనిచేసి బీఆర్ఎస్ పార్టీని ఓడించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని స్వర్ణకుమారి, రాంరెడ్డి చరణ్‌రెడ్డి, మండలాధ్యక్షుడు వెంకటరెడ్డి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేశ్, కాంగ్రెస్ నాయకులు ఏనుగు వెంకటరెడ్డి, కన్నేటి వెంకన్న, ప్రతాపనేని రఘు, లింగయ్య, మద్ది వీరారెడ్డి, మల్లారెడ్డి, తల్లంపాడు సర్పంచ్ శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.



గెలుపు సీపీఐ(ఎం) దే...

- ఇల్లందు గడ్డపై ఎర్ర జెండా ఎగురవేస్తాం
- సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణ

నవతెలంగాణ-కామేపల్లి

గెలుపు సీపీఐ(ఎం)దే... ఇల్లందు గడ్డపై ఎర్ర జెండా ఎగురవేస్తామని సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణ అన్నారు. మంగళవారం సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణ కామేపల్లి మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కామేపల్లి క్రాస్ రోడ్‌లోని హోటల్లో కళాయి తిప్పి ప్రచారం నిర్వహించారు. ఇల్లందు నియోజకవర్గంలో మూడో ప్రత్యామ్నాయ వైపు ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. కసితో రెండు పార్టీలకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. గెలుపు కచ్చితంగా మనదేనని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమాలలో సీపీఐ(ఎం) కామేపల్లి మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి, బాదాతు శ్రీను, గుండా వెంకట్‌రెడ్డి, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వింజం నాగభూషణం కాటినేని కృష్ణమూర్తి, కిన్నెర రామచంద్రయ్య, ఉపతల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి కృష్ణను గెలిపించాలని విస్తృత ప్రచారం

మండల పరిధిలోని పింజరమడుగు గ్రామంలో మంగళవారం సీపీఐ(ఎం) పింజర మడుగు గ్రామశాఖ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వింజం నాగభూషణం మాట్లాడుతూ నీతి నిజాయితీకి విలువలకు కట్టుబడి పనిచేసే ఎర్రజెండా పార్టీ కృష్ణాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కామేపల్లి మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, కాటనేని కృష్ణమూర్తి, గుండా వెంకటరెడ్డి, బాధావతు శ్రీను, కిన్నెర రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

'పాలడుగు'కు బ్రహ్మరథం పట్టిన జనం

ముగిసిన ప్రచారం



నవతెలంగాణ - బోనకల్

ధన బలం, అధికార బలం కలిగిన కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క, లింగాల కమల్ రాజుతో సమవుజ్జీగా హెూరాహెూరీగా జన బలం కలిగిన సిపిఎం మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్ నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ నెల 10వ తేదీన నామినేషన్ వేసిన అనంతరం సిపిఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ సిపిఎం, సిఐటియు నాయకుల, కార్యకర్తల, శ్రేణులు, సానుభూతిపరుల మద్దతుతో నియోజకవర్గ వ్యాపితముగా ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ సిపిఎం, సిఐటియు సానుభూతిపరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి పాలడుగు భాస్కర్ డోర్ పోస్టును అంటించారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్‌ను గెలిపించాలని, ప్రతి ఒక్క ఓటరును కార్యకర్తలు అభ్యర్థించారు. పాలడుగు భాస్కర్ తరపున సతీమణి సునీత, కుమారుడు, కుమార్తె కూడా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భాస్కర్ కార్మిక సంఘం నాయకుడని కార్మిక హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేసి విజయం సాధించాడని, అదే విధంగా మధిర నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించి మీలో ఒకరిగా ఉంటారంటూ విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. గ్రామాలలో ఎవరికి ఒక్క పైసా ఇవ్వకపోయినా నియోజకవర్గ వ్యాప్తంగా సిపిఎం కార్యకర్తలు సానుభూతిపరులు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి గ్రామాలలో పాలడుగు భాస్కర్‌కు మంచి ఆదరణ లభించింది. మల్లు భట్టి విక్రమార్క తరుపున ఆయన సతీమణి కుమారుడు ప్రచారం నిర్వహించారు. లింగాల కమల్ రాజు తరపున ఆయన కుమారుడు, కుమార్తె ప్రచారం నిర్వహించారు. పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ బహిరంగ సభలు నిర్వహించారు. రావినూతలలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్ ముదిగొండలో త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ పాల్గొన్నారు. ఈ బహిరంగ సభలు విజయవంతంగా ముగిశాయి. ఈ బహిరంగ సభలకు హాజరయ్యే ప్రజలకు ఏ ఒక్క రూపాయి ఇవ్వకపోయినా స్వచ్ఛందంగా హాజరై బహిరంగ సభలను విజయవంతం చేశారు.

పేద ప్రజల తరపున పోరాడే సీపీఐ(ఎం)కు ఓట్లు వేయండి

సీపీఐ(ఎం) జిల్లా సభ్యులు కొండపల్లి శ్రీధర్

నవతెలంగాణ-చుండ్రుగొండ



ఎల్లప్పుడూ కార్మికులకు, రైతులు, పేద ప్రజలు, అండగా ఉంటున్న సీపీఐ(ఎం)కు ఓటు వేయాలని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పేద ప్రజల కోసం పోరాడుతున్న పిట్టల అర్జున్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా సభ్యులు కొండపల్లి శ్రీధర్ కోరారు. మంగళవారం అశ్వరావుపేట నియోజకవర్గం సిపిఎం అసెంబ్లీ అభ్యర్థి పిట్టల అర్జున్ గెలిపించాలని మండలంలోని తిప్పనపల్లి, ఇందిరా నగర్, చంద్రుగొండ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల గురించి మాట్లాడే వారికి, ప్రభుత్వాలను నిలదీసే వారికి, అబివృద్ధి కోసం ప్రభుత్వాలను ప్రశ్నించే వారికి ఓటు వేయాలని కోరారు. రైతులు, కూలీలు వ్యాపారులు, పేద ప్రజల కోసం ప్రభుత్వాలతో పోరాడి సమస్యలను పరిష్కరించే వారిని గుర్తు చేశారు. పోడు పోరాటంలో జైలు శిక్ష అనుభవించినా పోరాటం ఆపలేని, వామపక్ష అభిమానులు, లౌకిక, ప్రజాస్వామ్య వాదులు, వ్యాపారులు, ప్రజలు ఆలోచించాలని, నీతివంతమైన పరిపాలన అందించటానికి, పాలకవర్గం చేసే తప్పులను ప్రశ్నించడానికి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. పార్టీలు ఫిరాయించిన వాళ్ళకు ఓటేద్దామా ? గెలిచిన, ఓడిన సీపీఐ(ఎం) పార్టీలోనే ఉన్న అభ్యర్థికి ఓటేద్దామా అని చైతన్యవంతమైన చంద్రుగొండ మండల ప్రజలు ఆలోచించాలని కోరారు. ప్రజా సమస్యల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధైర్యం, దమ్ము సిపిఐ(ఎం) పార్టీకి మాత్రమే ఉందని తెలిపారు. ప్రజలు, ఆలోచించాలని, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పైన ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఐలూరు రామిరెడ్డి, మండల కమిటీ సభ్యులు వేణు, రాజా, నాగులమీర, పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ ర్యాలీతో సత్తా చాటిన సీపీఐ(ఎం)

- 500 ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించిన పార్టీ శ్రేణులు
- భద్రాచలంలో సీపీఐ(ఎం) విజయం ఖాయం
- మాజీ ఎంపీ మీడియం బాబురావు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

నియోజకవర్గ కేంద్రమైన భద్రాచలం పట్టణంలో ఎన్నికల ప్రచారానికి చివరి రోజైన మంగళవారం భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో సీపీఐ(ఎం) సత్తా చాటింది. ఇప్పటికే వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం మండల కేంద్రాలలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించి యువతలో జోష్ నింపిన పార్టీ భద్రాచలం పట్టణంలో కూడా చివరి రోజున భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 500 మోటార్ సైకిల్ తో పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన డాక్టర్ మీడియా బాబురావు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో సీపీఐ(ఎం) గెలుపు ఖాయం అయిపోయిందని ధీమా వ్యక్తం చేశారు. భద్రాచలం నియోజకవర్గం ప్రజలు ఎంతో చైతన్యవంతులని తమ విలువైన ఓటుని నోటుకు అమ్ముకునే పరిస్థితి లేదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. డిసెంబర్ 3న ఎర్రజెండా ముద్దుబిడ్డలు గెలుపు ఉత్సవాలు నిర్వహించుకునేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజవర్గంలో కారం పుల్లయ్య గెలిస్తే సున్నం రాజయ్య, కుంజా బొజ్జిల పాలన మరోసారి పునరావృతం అవుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికే మండల కేంద్రాలలో కార్యకర్తల కృషితో ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా గ్రామ గ్రామాన నిర్వహించడం జరిగిందని



పట్టణంలో కూడా 20వ వార్డు పరిధిలో ప్రతి ఇంటి వెళ్లి కలిసి గతంలో సిపిఐఎం పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించామని ఆయన తెలియజేశారు. భద్రాచల నియోజవర్గ ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో విసిగి చెంది ఉన్నారని ఖచ్చితంగా ఎన్నికల్లో సిపిఐఎం అభ్యర్థి కారం పుల్లయ్య ని గెలిపించి అసెంబ్లీకి పంపించి తీరుతారని అన్నారు. పట్టణంలో కరకట్ట సమస్యతో పాటు డంపింగ్ యార్డ్ సమస్య ఐదు పంచాయతీల సమస్యలను కారం పుల్లయ్య గెలిచిన మొదటి దఫాలోనే పరిష్కారానికి పోరాటాన్ని ప్రారంభిస్తామని మీడియం బాబురావు స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో వెనుకబడ్డ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డబ్బుతో ప్రలోభ పెట్టి గెలవాలని ప్రయత్నాలు ప్రారంభించాయని విమర్శించారు. ఎవరిని కుయుక్తులు పన్నిన భద్రాచల నియోజకవర్గంలో సిపిఐఎం గెలుపు ఖాయం అయిపోయిందని స్పష్టం చేశారు. స్థానిక మార్కెట్ కమిటీ యార్డ్ నుండి ప్రారంభమైన ఈ ద్విచక్ర వాహన ర్యాలీలో అగ్రభాగాన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, ఏజే రమేష్, సీనియర్ నాయకులు జయశంకర్ రావు, ఉండి ప్రజలకు అభివాదం చేస్తూ కార్యకర్తను ఉత్సాహపరుస్తూ పట్టణంలోని పురవీధులలో ర్యాలీ నిర్వహించగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక, బి. రమేష్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, ఎర్రశెట్టి వెంకట రామారావు, పారేల్లి సంతోష్ కుమార్, కే సత్య, లక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు చుక్కా మాధవరావు, జి లక్ష్మీకాంత్, కే శ్రీను, రత్నం, ఏజే గౌతమి, తదితరులు ర్యాలీకి నాయకత్వం వహించి క్రమశిక్షణగా ఒక క్రమపద్ధతిలో ద్విచక్ర వాహన ర్యాలీని విజయవంతంగా ముగించారు.

పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ : ఎస్సైగజ్జెల నరేష్

నవతెలంగాణ ముదిగొండ.

తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్థానాలకు గురువారం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద మంగళవారం నుండి మండలంలో144 సెక్షన్ అమల్లో ఉంటదని ఎస్ఐ గజ్జెల నరేష్ తెలిపారు. ఎన్నికల కోడ్లో భాగంగా సభలు,సమావేశాలు,ర్యాలీలు, ప్రచారం ముగిసినందున ఎవరు కూడా ఎన్నికల ప్రచారాలు నిర్వహించరాదన్నారు.ఎన్నికల నిబంధనాలను ఉల్లంఘించరాదన్నారు.144 సెక్షన్ అమల్లో ఉంటదన్నారు. ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల పోలింగ్ మండలంలో ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీల వారు,ప్రజలు సహకరించాలన్నారు. ఎన్నికల నిబంధనాలను ఎవరైనా ఉల్లంఘించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై గజ్జెల నరేష్ హెచ్చరించారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ - అశ్వారావుపేట

పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు.వివరాలు ఇలా ఉన్నాయి స్థానిక నందమూరి నగర్ కు చెందిన సోమలంక సత్యనారాయణ (80) బట్టల వ్యాపారం చేస్తుంటాడు. మంగళవారం తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి నుండి బట్టలు కొనుగోలు చేసుకుని తిరిగి వచ్చాడు. బట్టల మూటతో రోడ్డు పక్క నిల్చున్నాడు.సత్తుపల్లి నుండి జంగారెడ్డిగూడెం వైపు వెళ్ళుతున్న బొగ్గు లారీ ఢీకొంది. ప్రమాదంలో సత్యనారాయణ అక్కడిక్కడే మృతి చెందాడు. ఎస్సై శివరామకృష్ణ పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ అనుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రజా పోరాటాల నిర్వహించే సీపీఐ(ఎం)ను గెలిపించండి

నవతెలంగాణ - దుమ్ముగూడెం



ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం అభివద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలు నిర్వహించే సిపిఐ (ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్యకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అసెంబ్లీకి పంపించండని సిపిఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దబ్బ నూతల కొత్తూరు, మానుగట్ట, కే లక్ష్మీపురం, గౌరవరం, మారేడుబాక, అచ్చుతాపురం, గంగోలు గ్రామాలలో పుల్లయ్య విజయాన్ని కాంక్షిస్తూ విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ సిపిఐ (ఎం) పార్టీకి పదవులు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అను నిత్యం పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, అనేక రకాల సమస్యలు పరిష్కారం కోసం అనేక ఉద్యమ పోరాటలు నిర్వహించిందని ప్రజల తరపున ప్రజా సమస్యల పరిష్కారం కోసం చట్ట సభల్లో ప్రశ్నించేందుకు సీపీఐ (ఎం) అభ్యర్థి కారం పుల్లయ్య ను గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు యలమంచిలి శీను బాబు, కంగాల రాంబాబు, సోయం జోగారావు, సిసం సురేష్, తెల్లం ధర్మయ్య, కల్లూరి లక్ష్మయ్య, గట్టుపల్లి వెంకటేశ్వర్లు, పూనెం శోభ, కొమరం రాముడు, కొర్స వెంకటేష్, బైరెడ్డి సతీష్, గుడ్ల రామ్మోహన్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే అన్ని రంగాల్లో అభివృద్ధి





- ఉమ్మడి జిల్లాలో 10 అసెంబ్లీ సీట్లు గెలుస్తాం
- భారీ ప్రదర్శన రోడ్ షో కార్నర్ మీటింగ్లో
- ఎంపీ వద్ది రాజు, ఎమ్మెల్యే హరిప్రియ

నవతెలంగాణ-ఇల్లందు

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో చివరి రోజు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో ఎంపీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్యే హరిప్రియ, జిల్లా నేత మడత వెంకట గౌడ్ మాట్లాడారు. భారీ జన సందోహాన్ని చూస్తుంటే హరిప్రియ మరోసారి గెలవడం తథ్యమన్నారు. గత తొమ్మిది ఏళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. మూడో విడత హ్యాట్రిక్ కాయమన్నారు. 90 అసెంబ్లీ స్థానాలు సాధించి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో తిరుగులేని ఆదిపత్యం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జిల్లాలో టీఆర్ఎస్ పార్టీ 10 అసెంబ్లీ స్థానాలు గెలుస్తామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోనూ మున్సిపల్ కేంద్రంలోనూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశానన్నారు. ప్రతి కుటుంబానికి అండగా మీ సేవలో ఉంటానని మరోసారి ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రదర్శనలో గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ మడత రమ, టీబీజీకే నేత రంగనాథ్, వైస్ చైర్మన్ జానీ భాషా, కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే కేసులు తప్పవు

పినపాక : ఎన్నికల నియమావళి ప్రకారం సాయంత్రం 4 గంటలకు ప్రచారం మైకులన్ని మూగబోయాయి. ఈ నేపథ్యంలో సీఐ శివప్రసాద్ మాట్లాడుతూ..నేతలు నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఈసీ హెచ్చరికల నేపథ్యంలో కేసులు నమోదు చేస్తామన్నారు.

పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

నవతెలంగాణ-పినపాక

మండలంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 30న జరిగే పోలింగ్ ప్రక్రియ కోసం ఏర్పాట్లు చేశామని, ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేలా చర్యలు చేపట్టినట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్, తాసిల్దార్ వీరభద్ర ప్రసాద్, మండల ఎన్నికల సెక్టార్ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. పకడ్బందీగా పోలింగ్ జరిగేలా అన్ని విభాగాలు కృషి చేస్తున్నాయని, సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. యువత, మహిళలు, దివ్యాంగులను పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని, టాయ్‌లెట్స్ ఇతర సౌకర్యాలను పోలింగ్ సిబ్బందితోపాటు ఓటర్లు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

నవతెలంగాణ 04
ఖమ్మం
బుధవారం | నవంబర్ 29 2023 | www.navatelangana.com

కేసీఆర్‌కు నిరుద్యోగుల ఉసురు

- రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ కుటుంబం
- కారేపల్లిలో రాందాస్ భారీ రోడ్ షో

నవతెలంగాణ-కారేపల్లి

నిధులు, నీళ్లు, నియామకాలు హామీతో అధికారం అనుభవించిన కేసీఆర్ కుటుంబం నిరుద్యోగుల ఆశలు అడియాశలు చేసిందని, నిరుద్యోగుల ఉసురు తగలనుందని కాంగ్రెస్ వైరా నియోజవర్గ అభ్యర్థి మాలోత్ రాందాస్‌నాయక్ విమర్శించారు. మాలోత్ రాందాస్ మంగళవారం కారేపల్లి మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలోని గాంధీనగర్, కారేపల్లిలో రోడ్ షో నిర్వహించారు. రాందాస్ రోడ్ షోకు జనం భారీగా తరలి వచ్చారు. మేదరి వీరప్రతాఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళ్లు అర్పించారు. ఈ సంధర్భంగా కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు ఉద్యోగాల నోటిఫికేషన్ కోసం ఎదురుచూడటం, నోటిఫికేషన్లు రద్దుతోనే 10 ఏండ్లు



గడిపోయిందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదు కాని కేసీఆర్ కుటుంబంలోని అందరికి పదవులు దక్కాయన్నారు. ప్రభుత్వ పథకాలను అమ్ముకున్న చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానికే చెల్లిందని విమర్శించారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందకుండా పలుకుబడి, పైరవీలు, డబ్బులు చెల్లించిన వారికి అందాయన్నారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల సమన్యాయం అందుతుందన్నారు. ప్రజా ఆదరణ మరవలేనిదని వైరా కాంగ్రెస్ హస్తంగతం కానుందన్నారు. కాంగ్రెస్‌ను అధిక మెజార్టీతో గెలిపించి ప్రజాసేవకు దాసుడైన రామదాస్‌నాయక్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, టీపీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, నాయకులు బానోత్ దేవ్లానాయక్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్(టోనీ), కాపా చంద్రం, పొలగాని శ్రీనివాస్, ఈసాల నాగేశ్వరరావు, గుగులోత్ భీముడు, బానోత్ హీరాలాల్, వాంకుడోత్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తన గెలుపుకు మద్దతు ఇవ్వాలని కోరిన సండ్ర

నవతెలంగాణ-కల్లూరు



మండల పరిధిలోని కొర్లగూడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు చాట్ల రాముని కలిసి అసెంబ్లీ ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి ఓట్ల వేయాలని బీఆర్ఎస్ సత్తుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య కోరారు. మంగళవారం సండ్ర కొర్లగూడెం గ్రామం వెళ్లి చాట్ల రాముని మర్యాదపూర్వకంగా కలిశారు. తన గెలుపు కోసం అహర్నిశలు కృషిచేయాలని కోరారు . ఆయనతో పాటు నల్లగట్ల కోటేశ్వరరావు, నలగట్ల వేణు, జోన్నలగడ్డ నవీన్, ఉన్నారు.

కోరం గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కామేపల్లి

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఊటుకూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏపూరి మహేందర్ కుమార్ నేతృత్వంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపూరి మహేంద్రకుమార్ మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదని కోరం కనకయ్య గెలవడం ఖాయమన్నారు. మెజార్టీ వైపే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఎంపిటిసిలు జగదీశ్వర్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాజీ ఎంపిపి జర్పల లక్ష్మణ్‌నాయక్, సర్పంచ్ కొడెం సులోచన, వీరితో పాటు మండల పరిధిలో అన్ని కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు బాణాపురం హైస్కూల్ విద్యార్థి

నవతెలంగాణ-ముదిగొండ



మండల పరిధిలోని బాణాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ఎం.యశ్వంత్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 బాలుర రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక అయ్యారని హైస్కూల్ హెచ్ఎం ఇవి రామిరెడ్డి మంగళవారం తెలిపారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన క్రికెట్ పోటీ ఎంపికలో మంచి ప్రతిభ కనపరిచిన యశ్వంత్ త్వరలో మహబూబ్ నగర్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో పాల్గొననున్నారని ఆయన చెప్పారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థి యశ్వంత్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.వెంకటరామిరెడ్డి, పిఈటి వి.శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, విద్యార్థులు హర్షం వ్యక్తం వ్యక్తం చేసి యశ్వంత్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో మంచి విజయాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.



వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-వైరాటౌన్

సిపిఐ(ఎం) వైరా అసెంబ్లీ అభ్యర్థి భూక్యా వీరభద్ర విజయాన్ని కాంక్షిస్తూ వైరా మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ బజార్, సంత బజార్ లో మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి భూక్యా వీరభద్రం ఎన్నికల కరపత్రాన్ని, ఈవీఎం బ్యాలెట్ నమూనా పత్రాన్ని పంపిణీ చేస్తూ నోట్లు ఎవరు ఇచ్చినా తీసుకుని ఓట్లు సిపిఐ(ఎం) సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చైతన్యవంతమైన వైరా ప్రజలు ఆలోచించి సిపిఐ(ఎం) అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహనరావు, శాఖా కార్యదర్శి ఓర్పు సీతారాములు, దేవుళ్ళ కృష్ణ, బత్తుల ప్రమీల, బత్తుల కరుణ, వల్లెపు కొండలు, ఉప్పు రామకృష్ణ, దండిగిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీ తీసి.. జోష్ నింపి

- పొంగులేటి శీనన్న భారీ మెజారిటీని కాంక్షిస్తూ.. శ్రేణుల ఉత్సాహం
- పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సందోహం

నవతెలంగాణ-నేలకొండపల్లి

కాంగ్రెస్ పాలేరు అసెంబ్లీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భారీ మెజారిటీని కాంక్షిస్తూ కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, ఆ పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీ తీసి జోష్ నింపారు. మంగళవారం నేలకొండపల్లిలో ప్రసాద్ రెడ్డి స్వయంగా బుల్లెట్ నడుపుతూ..అందరినీ ఉత్సాహ పరుస్తూ.. ముందుకు సాగారు. నేలకొండపల్లి పట్టణం మొత్తం ఈ బైక్ ర్యాలీ సాగింది. ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని, రాబోయే ఇందిరమ్మ రాజ్యంలో జననేత మీ శీనన్న అందరికీ అండగా నిలుస్తారని ప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా బాధ్యులు కూరపాటి వెంకటేశ్వర్లు, ఎంపీపీ వజ్జా రమ్య, కాంగ్రెస్ నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు, నెల్లూరి భద్రయ్య, పాల్గొన్నారు.

కైకొండాయ గూడెం.. కాంగ్రెస్ ప్రచార మయం



ఖమ్మం రూరల్ : ప్రచారమా.. ఇప్పుడే విజయోత్సవ ప్రదర్శనా.. అన్నట్లుగా పాలేరు కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి పొంగులేటి శీనన్న భారీ మెజారిటీని కాంక్షిస్తూ.. కైకొండాయి గూడెంలో జనం తండోపతండాలుగా తరలివచ్చారు. మంగళవారం వందలాది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ప్రదర్శన తీశారు. సిపిఐ, టిడిపి శ్రేణులు కూడా కదిలి వచ్చి.. మేము సైతం అంటూ తోడయ్యారు. జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి హాజరవగా.. బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..: డివైడర్, సెంట్రల్ లైటింగ్, స్మశాన వాటిక, ఇళ్లు, ఇళ్ల స్థలాల సమస్య తీవ్రంగా ఉందని, బీ ఆర్ ఎస్ పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు.



ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నటువంటి అభ్యర్థిని ఆశీర్వదించండి

- సీపీఐ(ఎం) అభ్యర్థికి జూలూరుపాడు మండలంలో ఘన స్వాగతం పలికిన మండల ప్రజలు

నవ తెలంగాణ - జూలూరుపాడు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నటువంటి అభ్యర్థిని ఆశీర్వదించాలని సిపిఎం పార్టీ అభ్యర్థి భూక్య వీరభద్రం కోరారు. మండలంలోని ప్రజాసంఘాలు బలపరిచిన సిపిఎం పార్టీ అభ్యర్థి భూక్యా వీరభద్రం మంగళవారం జూలూరుపాడు మండలంలోని విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలు ఘనస్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా భూక్య వీరభద్రం మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకొచ్చిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్, మండల కమిటీ సభ్యులు నల్లమల్ల చందర్ రావు, లకావత్ శ్రీను, బానోత్ మదు, గార్లపాటి వెంకటి, బానోత్ ఇస్రా నాయక్, మాలోత్ రాములు, ఊడల వెంకటేశ్వర్లు, పెరుమల వెంకటి, గడిదేసి కనకరత్నం, పద్దం సుగుణ, తాటి పద్మ, సీతారాములు, గార్లపాటి పవన్ కుమార్, బోడ అభిమిత్ర, జమ్మి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో 144 సెక్షన్ అమలు

నవతెలంగాణ-ఎర్రుపాలెం

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సందర్భంగా ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమల్లో ఉన్నట్లు స్థానిక ఎస్సై సురేష్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అ వాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాం తమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహిం చేందుకు మంగళవారం సాయంత్రం 5 గంటల తరువాత నుంచి 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు సురేష్ తెలిపారు. మండల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులు గుంపులుగా తిరగొద్దని తెలిపారు. రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ధరించ వద్దని, ప్రదర్శించ వద్దని తెలిపారు. మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదని, రాజకీయ పార్టీల కు సంబందించిన పాటలు, ఉపన్యాసాలు ఇవ్వకూడ దని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచా రం ముగిసిన వెంటనే 144వ సెక్షన్ అమలు లోకి వ స్తుందని 48 గంటల పాటు మద్యం దుకాణాలనుమూ సివేయాలని తెలిపారు.ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులు స్వస్థతలాలకు తిరిగి వెళ్ళిపోవాలని తెలిపారు. వీటికి విరుద్ధంగా పాటించిన వారి పై కఠిన చర్య లు తీసుకోవటం ఉంటుందని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
బుధవారం | నవంబర్ 29, 2023 | www.navatelangana.com



30న మన వేలుకు ఇంక్...ఖమ్మం మొత్తం పింక్

బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

నగరంలో భారీ బైక్ ర్యాలీ

నవతెలంగాణ - ఖమ్మంకార్పొరేషన్

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మంనగరంలో బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ అధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ పెవిలియన్ గ్రౌండ్ నుండి ప్రారంభమై జెడ్పీ సెంటర్ మీదగా బోనకల్ క్రాస్ రోడ్, ముస్తఫా నగర్, చర్చ్ కాంపౌండ్, ప్రకాష్ నగర్, గాంధీ చౌక్, శివాలయం రోడ్, జూబ్లీ క్లబ్, బస్ డిపో రోడ్, రాపర్తి నగర్, ఎన్టీఆర్ మార్గ్, ఇల్లందు సర్కిల్, ఇందిరా నగర్ సర్కిల్, మమత రోడ్ లోని మమత హాస్పిటల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ మీ అజయ్ అన్న గెలుపును ఎవరూ అడ్డుకోలేరని, అందరికీ అర్థమయ్యేలా 30వ తేదీన మన వేలుకు ఇంకు.. 3వ తేదీన ఖమ్మం మొత్తం పింకు...ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీ నామ నాగేశ్వరరావు, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, మేయర్ పునుకోల్లు నీరజ, సూడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, టౌన్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కందుకూరు సత్తా రాష్ట్రవ్యాప్తంగా మారుమోగాలి

- రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి
- కందుకూరులో ప్రచారం ముగించటం నా పూర్వజన్మ సుకృతం
- బీఆర్ఎస్ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య

నవతెలంగాణ-వేంసూరు

కందుకూరు సత్తా రాష్ట్రవ్యాప్తంగా మారుమోగే విధంగా నేడు జరగనున్న ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్యకు అత్యధిక మెజార్టీ తీసుకురావాలని రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి అన్నారు. మంగళవారం సండ్ర వెంకట వీరయ్యతో కలిసి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారధిరెడ్డి మాట్లాడుతూ 15 ఏండ్లగా మీతో ఉన్న సండ్ర వెంకట వీరయ్య మీకు దొరకటం మీ అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అభివృద్ధి తిరిగి కొనసాగాలంటే సండ్ర వెంకట వీరయ్యను గెలిపించాల్సిన అవసరం ఉందని, వెంకట వీరయ్యను గెలిపించి కేసిఆర్‌కు బహుమతిగా ఇవ్వటం నా కర్తవ్యం అని తెలిపారు. సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ఎన్నికల ప్రచారాన్ని కందుకూరులో ముగించటం నా పూర్వజన్మ సుకృతం అని, నా గెలుపు కోసం ఎప్పుడు ప్రచారానికి రాని వ్యక్తి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం నిర్వహించడం భగవంతుడు ఇచ్చిన వరం అన్నారు. ఆయన సహకారంతో రానున్న రోజుల్లో కందుకూరులో రోల్ మోడల్‌గా తీర్చిదిద్ది మీ అందరి రుణం తీర్చుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సర్పంచ్ ఎంపీటీసీ గ్రామస్తులు పాల్గొన్నారు.



నీతి నిజాయితీగా పరిపాలించిన ఘనత సీపీఐ(ఎం)దే

- నిజాయితీపరుడు యర్రా శ్రీకాంత్‌కు ప్రజలు స్వచ్ఛందంగా ఓటేయండి
- సీపీఐ(ఎం) రాష్ట్ర నేత పోతినేని, నున్నా నాగేశ్వరావు
- నాకు వేసే ప్రతి ఓటు పోరాట ఆయుధం
- సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్
- నగరంలో సీపీఐ(ఎం) గెలుపును కాంక్షిస్తూ భారీ మోటర్ సైకిల్ ర్యాలీ

నవతెలంగాణ-ఖమ్మం



ఖమ్మంలో నీతి నిజాయితీగా పరిపాలించిన ఘనత సీపీఐ(ఎం)దే అని, నిజాయితీగల సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్‌కి ప్రజలు స్వచ్ఛందంగా ఓటేయండనీ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మంలోనిసీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్ విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం నగరంలో సీపీఐ(ఎం) అధ్వర్యంలో భారీ మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. తొలుత ర్యాలీ ఎన్ఎస్‌పీ క్యాంప్, సుందరయ్య భవన్ నుండి పాత బస్టాండ్ నుండి జడ్పి సెంటర్ ఇల్లందు క్రాస్ రోడ్ మీదుగా గట్టయ సెంటర్ తిరిగి సుందరయ్య భవన్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఖమ్మంలో నీతి నిజాయితీగా పరిపాలించిన ఘనత సీపీఐ(ఎం)దే అని, నిజాయితీగల సీపీఐ(ఎం)కి యర్రా శ్రీకాంత్ కి ప్రజలు ఓటేయండనీ, మిగతా వారు ఎప్పుడైన కార్మికుల, ప్రజా సమస్యలపై పోరాడేరా అన్ని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల, ప్రజల కోసం పనిచేస్తున్న సీపీఐ(ఎం)కి, యర్రా శ్రీకాంత్‌కి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ నేను సామాన్యుడిని అని, గత 35 సంవత్సరాలుగా కార్మిక ఉద్యమంలో వారి సమస్యలపై పోరాడుతూ ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా నేను మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు. గత నలభై ఐదు సంవత్సరాల నుంచి సీపీఐ(ఎం)లో ఉంటూనే అనేక పోరాటాలు ప్రజల సమస్యల కోసం కృషి చేశానని, అనేక నిర్బంధాలు, కేసులను సైతం ఎదుర్కొని పనిచేస్తున్నానని ఆయన తెలిపారు. అందుకనే ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నానని, నన్ను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా కార్మికుల, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతానని, మీరందరూ నాకు ఓట్లు వేసి గెలిపించలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్, మాజి మున్సిపల్ చైర్ పర్సన్ అఫ్రోజ్ సమీనా, సీపీఎం కార్పొరేటర్లు యర్రా గోపి, వేల్లంపల్లి వెంకట్రావు, సీపీఎం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, తుమ్మ విష్ణు, నందిపాటి మనోహర్, యమ్‌ఏ .జబ్బార్, డి.తిరుపతిరావు, యస్.నవీన్ రెడ్డి, బండారు రమేష్, పి.రమ్య, యస్‌కే. మీరా, చింతల రమేష్, తుడుం ప్రవీణ్, బొడపట్ల సుదర్శన్, జిల్లా ఉపేందర్, వాజినేపల్లి శ్రీనివాసరావు, బండారు యాకయ్య, శీలం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

పాలడుగు భాస్కర్ విజయం ఖాయం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు
- బోనకల్‌లో భారీ బైక్ ర్యాలీ

నవతెలంగాణ - బోనకల్



సీపీఐ(ఎం)మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయం ఖాయమని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల వ్యాప్తంగా భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ మోటార్ సైకిల్ ర్యాలీని స్థానిక పెట్రోల్ బంక్ వద్ద పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావులు పార్టీ జెండా ఊపి మోటార్ సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో అభివృద్ధి ఆగిపోయిం దన్నారు. అభివృద్ధి జరగాలంటే సీపీఐ(ఎం) ఎమ్మెల్యే వల్లనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క, బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు బూర్జువా, పెట్టుబడుదారుల ప్రతినిధులని, వారికి ప్రజా సమస్యలు, కార్మిక సమస్యలు పట్టవన్నారు. ఎమ్మెల్యే పదవిని వీరు అడ్డుపెట్టుకొని సంపాదనకు పాల్పడతారన్నారు. అదే సిపిఎం ఎమ్మెల్యే పాలడుగు భాస్కర్ ప్రజా సమస్యల కోసం ఉపయోగిస్తారన్నారు. గత 20 ఏళ్లుగా పదవి లేకపోయినా సిపిఎం, సిఐటియు నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తూనే ఉంది అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు మండల కమిటీ సభ్యులు తుళ్లూరు రమేష్, కిలారు సురేష్, నోముల పుల్లయ్య, గుగులోతు పంతు, చిట్టుమోదు నాగేశ్వరరావు, నిమ్మల రామారావు, కొమ్మినేని నాగేశ్వరరావు, బంధం శ్రీనివాసరావు, దొప్ప కొరివి వీరభద్రం, ఏడు నూతల లక్ష్మణరావు, కళ్యాణపు శ్రీనివాసరావు వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు, ప్రజాసంఘాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కారు గుర్తుకు ఓట్లేసి మరోసారి ఆశీర్వదించండి

- మరింత సేవ చేసే అవకాశం కల్పించండి
- 20 వేల మెజార్టీతో గెలుస్తా
- బీఆర్ఎస్ పాలేరు అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-నేలకొండపల్లి



కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించేలా కులమత రాజకీయాల కతీతంగా ప్రజలంతా మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని బీఆర్ఎస్ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ముజ్జుగూడెం గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలు, హారతులు పట్టి పూలమాలతో ప్రజల ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి ఎన్నబోయిన శ్రీను, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలా ప్రసాద్, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, తన్నీరు సత్యనారాయణ, శీలం వెంకటలక్ష్మి, భూక్య సుధాకర్, కుండా శ్రీనివాసరావు, యాతాకుల భాస్కర్, కోటి సైదారెడ్డి, నంబూరి సత్యనారాయణ, షేక్ హుస్సేన్, గొలుసు రవి, వంగవీటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

20 వేల మెజార్టీతో గెలుస్తా

ఖమ్మంరూరల్ : పాలేరులో తాను 15 వేల నుంచి 20 వేల మెజార్టీతో గెలవబోతున్నట్లు బీఆర్ఎస్ పాలేరు అభ్యర్థి కందాల ఉపేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలో సాయిగణేశ్ నగర్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కందాళ మాట్లాడారు. ఏ గ్రామం ఎక్కడ ఉందో తెలియని వాళ్ల పాలేరులో తనపై పోటీ చేసి ధన బలంతో గెలవాలని చూస్తున్నారని విమర్శించారు. తాను రాజకీయాల్లో భిన్నమైన వ్యక్తినని, అబద్దాలు చెప్పనని వివరించారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. 2014 కంటే ముందు, ఆ తరువాత చూస్తే అభివృద్ధి అనేది ఎంత జరిగిందో ప్రజలకే తెలుస్తుందన్నారు. పాలేరులో వ్యవసాయాధారిత పరిశ్రమను ఏర్పాటు చేస్తామన్నారు. బైపాస్ రోడ్డును నాలుగు వరుసలుగా విస్తరించాలని ప్రతిపాదనలు పంపించినట్లు వివరించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా త్వరలోనే పాలేరుకు గోదావరి నీళ్లు వస్తాయన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే పాలేరు నియోజకవర్గంలో ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు అమలు చేస్తామన్నారు. తనపై పోటీ చేస్తున్న వ్యక్తి డబ్బును నమ్ముకున్నాడని, తాను ప్రజలను నమ్ముకున్నట్లు తెలిపారు. ప్రజలు మరో అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రజలంతా ఈనెల 30వ తేదీన కారు గుర్తుపై ఓటువేసి తనను గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు జీవన్‌కుమార్ పాల్గొన్నారు.



కేంద్రంలో క్రిమినల్ ప్రభుత్వం



- నీతిబాహ్య చర్యలకు పాల్పడుతోంది..
- తెలంగాణ సాధనలో కేసీఆర్ కపట నిరాహారదీక్ష
- ఆ వివరాలు బయటపెట్టిన డాక్టర్ గోపీనాథ్‌పై మారుణాయుధాల కేసు
- సీపీఐ జాతీయ నాయకులు నారాయణ
- కేసీఆర్‌ది నరరూప రాక్షసుడి పాలన

: పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలో క్రిమినల్ ప్రభుత్వం పాలిస్తోందని బీజేపీని ఉద్దేశించి సీపీఐ జాతీయ నాయకులు కె.నారాయణ అన్నారు. బీజేపీ కక్ష పూరిత చర్యలను ఆయన ఏకరువు పెట్టారు. కేంద్రంలోని నీతి బాహ్యమైన ప్రభుత్వానికి కేసీఆర్ మద్దతు పలుకుతుండటం దారుణమన్నారు. మోడీ, కేసీఆర్‌లు సహజీవనం చేస్తున్నారని విమర్శించారు. ఖమ్మం రూరల్ మండలంలోని పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో నిరాహారదీక్ష సందర్భంగా కేసీఆర్ ఎలాంటి కపట నాటకాలు ఆడారో బయటపెట్టిన స్థానిక వైద్యులు డాక్టర్ గోపీనాథ్‌పై మారుణాయుధాల కేసు పెట్టినట్లు తెలిపారు. బతకడానికి ఉపయోగపడే అనేక మెడిసిన్‌లను ఆనాడు ఇచ్చినట్లు గోపినాథ్ తెలిపారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై కక్షపూరితంగా బీజేపీ వ్యవహరిస్తుందన్నారు. నామినేషన్ వేసే రోజే పొంగులేటిపై ఐటీ దాడులు, బీజేపీ నుంచి మారిన పది రోజులకే వివేక్‌పై దాడులు దీనిలో భాగమేనన్నారు. కేసీఆర్, మోడీ లివింగ్ టుగెదర్‌లో ఉన్నారన్నారు. కేంద్ర, రాష్ట్రాల్లోని దుర్మార్గపు ప్రభుత్వాలను దించేయాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్‌తో ఒక్కసీటుకు ఒప్పుకున్నామన్నారు. 30వ తారీఖుతో కేసీఆర్‌ను ఫాంహౌస్‌లోనే పెడతామన్నారు.

కేసీఆర్ నరరూప రాక్షసుడు: పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కేసీఆర్ అనే నరరూప రాక్షసుడి పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేసేందుకు కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్న సీపీఐ, సీపీఐ(ఎంఎల్), టీడీపీ, వైఎస్ఆర్‌టీపీ, తెలంగాణ జనసమితి తదితర పార్టీలకు పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఫలితాలు కాంగ్రెస్‌కు పూర్తి అనుకూలంగా ఉంటాయన్నారు. కాంగ్రెస్ ఉచిత కరెంట్, రైతుబంధు వంటి పథకాలు వేటికీ వ్యతిరేకం కాదన్నారు. కాంగ్రెస్ చేసేదే చెబుతుంది...చెప్పిందే చేస్తుందన్నారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని, ఎకరానికి రూ.7,500 రైతుబంధు ఇస్తుందన్నారు. ఉచిత కరెంట్ పేటెంటే కాంగ్రెస్‌ది అని పేర్కొన్నారు. వ్యవసాయానికి వందశాతం 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తామన్నారు. కేసీఆర్ కుటుంబం దోచిన రూ.1.30 లక్షల కోట్లను అధికారంలోకి వచ్చాక ముక్కుపిండి వసూలు చేస్తామన్నారు. వాటితో ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను నెరవేరుస్తామన్నారు. రాజకీయంగా కేసీఆర్ సమాధి కావడం ఖాయమన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలను కాంగ్రెస్, సీపీఐ గెలుచుకుంటుందన్నారు. సింగరేణి ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. పాలేరులో తనను, కాంగ్రెస్ అభిమానులకు ఇబ్బంది పెట్టేందుకు విఫలయత్నం చేశారన్నారు.

కేసీఆర్ పాలనలో సహజ వనరులనూ దోచారు: తుమ్మల నాగేశ్వరరావు

కేసీఆర్ పాలనలో సహజవనరులన్నింటినీ దోచారని ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అక్రమాలు, ఇసుక, మట్టి, బొగ్గు దందాలు అనేకం చోటు చేసుకున్నాయన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టీడీపీ ఖమ్మం పార్లమెంటరీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, రామిరెడ్డి చరణ్‌రెడ్డి, పొంగులేటి ప్రసాదరెడ్డి, నల్లమల వెంకటేశ్వర రావు, మద్దినేని స్వర్ణకుమారి, ఎర్నేని రామారావు, చోటేబాబా, చావా శివరామకృష్ణ, ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సీపీఐ జిల్లా నాయకులు దండి సురేష్, మౌలానా పాల్గొన్నారు.



మరోసారి ఆశీర్వదించండి

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలాన్ని అభివృద్ధి చేసిన తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కారు గుర్తుకు ఓటు చేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న పాల్గొన్నారు.

పాయంకే మాలల మద్దతు : బూర్గుల

నవతెలంగాణ-మణుగూరు

కాంగ్రెస్ పార్టీ దళితుల సాధికారత, అభివృద్ధి కోసం గతంలో దేశంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని చిత్తశుద్ధితో అమలు చేసిందని అలాంటి పార్టీ అధికారంలో ఉంటే దళితులకు మరింత మేలు జరుగుతుందన్న నమ్మకంతోనే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మాల ప్రజా సంఘాలన్నీ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపాయని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు తెలిపారు. మణుగూరులో ముఖ్య నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకువచ్చి నిధులను పక్కదారి పట్టకుండా చట్టబద్ధత చేసిందని అంతేకాక ఎస్సీ, ఎస్టీలకు ఒక కోటి రూపాయల వరకు పూచికత్తులేని రుణాలు అందించి సబ్సిడీలను వెంటనే విడుదల చేసి దళిత గిరిజనులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కృషి చేసిందని, ఎస్సీ కార్పొరేషన్ను ఏర్పాటు చేసి దళితులకు నిరంతరం రుణాలను అందించిందని, ఇలాంటి పథకాలతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని బూర్గుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సీనియర్ నాయకులు దాసరి ఏసురత్నం, తదితరులు పాల్గొన్నారు.

మీరిచ్చిన ఓటు ద్వారా... సత్తుపల్లి కీర్తిని పెంచా

- అభివృద్ధి కొనసాగాలంటే నాకు ఓటు వేయండి
- ప్రజల చిరకాల వాంఛ సత్తుపల్లిని జిల్లా చేస్తా
- విలేకర్లతో బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య



నవతెలంగాణ-సత్తుపల్లి

గత మూడు ఎన్నికల్లో నాకు మీరిచ్చిన ఓటు ద్వారా సత్తుపల్లి కీర్తిని, గౌరవాన్ని పెంచానని సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య అన్నారు. మంగళవారం కౌన్సిలర్ మట్టా ప్రసాద్ గృహం వద్ద సండ్ర విలేకర్లతో మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వంలో సత్తుపల్లిలో జరిగిన అభివృద్ధిపై ఎన్నికల ప్రచారాల్లో ప్రజల నుంచి పూర్తి మద్దతు లభించిందని సండ్ర అన్నారు. ప్రత్యర్థి పార్టీలు సోషల్ మీడియా వేదికగా ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నారని, తప్పుడు కల్చర్‌కు తెరలేపినా సోమవారం సత్తుపల్లిలో జరిగిన బీఆర్ఎస్ నిర్వహించిన భారీ ప్రదర్శనతో ప్రజలు ఎవరి వెంట ఉన్నారనే విషయం తేలిపోయిందన్నారు. రిమోట్ కంట్రోలు ద్వారా నియంత్రించే వ్యవస్థ ప్రత్యర్థి వర్గానిదన్నారు. ప్రత్యర్థి పార్టీ వెనకుండే నాయకత్వాన్ని, నా వెంబడుండే నాయకత్వాన్ని ప్రజలు పరిశీలన చేయాలన్నారు. అందుబాటులో ఉండే నన్ను గెలిపించాలని ప్రజలకు సండ్ర విజ్ఞప్తి చేశారు. మధ్యవర్తి లేకుండా నన్ను కలుసుకొనే విధంగా ఉండే రాజకీయ వ్యత్యాసాన్ని కూడా ప్రజలు గమనంలోకి తీసుకోవాలన్నారు. మీరిచ్చిన అవకాశంతో సేవకుడిగా కార్యకర్తలా వ్యవహరించానే తప్ప అధికార దర్పంతో విర్రవీగలేదని సండ్ర స్పష్టం చేశారు.

సత్తుపల్లిని జిల్లాగా చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తా

సత్తుపల్లి ప్రజల చిరకాల వాంఛ అయిన సత్తుపల్లిని జిల్లాగా చేయడానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని సండ్ర తెలిపారు. అలాగే కుర్నవల్లి, చెన్నూరు, గంగారం మేజరు గ్రామాలను మండలాలుగా, పెనుబల్లి, వేంసూరు మండలాలకు అనుసంధానంగా మరో మండలం ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని సండ్ర తెలిపారు. కల్లూరులో డిగ్రీ కళాశాల, తల్లాడలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే సత్తుపల్లిలో ఐటీ హబ్, బుగ్గపాడు ఫుడ్‌పార్క్‌ను త్వరిత గతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు. కల్లూరులో పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ మూడేండ్ల కాలంలో సత్తుపల్లి నియోజకవర్గంలో రూ. వెయ్యి కోట్లకు పైగా అభివృద్ధి జరిగిందన్నారు. అలాగే సత్తుపల్లిలో రూ. 125 కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇవన్నీ కాగితాల మీద ఉన్నవి కావని క్షేత్రస్థాయికి వెళ్లి చూడొచ్చన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణచైతన్య, జెడ్పీటీసీ సభ్యులు కూసంపూడి రామారావు, కౌన్సిలర్ మట్టా ప్రసాద్, నాయకులు ఎస్కే రఫీ, ఎస్కే వలీ, మిద్దే శ్రీను, పాలకుర్తి రాజు, కన్నారావు, పాల్గొన్నారు.

c m y k

భద్రాచలంలో అనూహ్య రాజకీయ పరిణామాలు

ఎన్నికల రేసులో ముందు స్థానంలోకి దూసుకొచ్చిన సీపీఐ(ఎం)

- సీపీఐ(ఎం) కే మా ఓటు అని తీర్మానాలు చేస్తున్న ఆదివాసీ గ్రామాలు



నవతెలంగాణ-భద్రాచలం

భద్రాచలం రాజకీయాలలో గత రెండు రోజుల నుండి రాజకీయ సమీకరణలు అనూహ్యంగా మార్పులు చెందుతున్నాయి. ఎవరూ ఊహించని రీతిలో సీపీఐ(ఎం) ఎన్నికల రేసులో దూసుకు వస్తూ మొదటి స్థానంలో నిలుస్తున్నది. ఇప్పటికే ఏజెన్సీలోని అనేక గిరిజన గ్రామా ప్రజలు ఈ ఎన్నికలలో సుత్తి కొడవలి నక్షత్రానికే ఓటు వేసి గెలిపిస్తామని తీర్మానాలు కూడా చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ మొదలైన తొలి రోజుల్లో భద్రాచల నియోజవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీకి పోటీ తీవ్రంగా ఉంటుందని అందరు భావించడమే కాక పత్రికలో కథనాలు, రాజకీయ విశ్లేషకులు కూడా అదే అంచనాతో ఉన్నారన్న విషయం తెలిసిందే. మారిన రాజకీయ సమీకరణ నేపథ్యంలో భద్రాచలం ఎన్నికల బరిలో సీపీఐ(ఎం) పోటీకి దిగడంతో పాటు యువకుడైన కారం పుల్లయ్యను అభ్యర్థిగా నిలబెట్టి వేలాది మందితో నామినేషన్ ర్యాలీ నిర్వహించి ఎవరికి అంతుచిక్కని పద్ధతులలో చాప కింద నీరు లాగా నియోజకవర్గ మొత్తం విస్తృతంగా ప్రచారం నిర్వహించిన నేపథ్యంలో అధికార బీఆర్ఎస్ పార్టీ పోటీలో మూడో స్థానానికి పడిపోయి, కాంగ్రెస్, సీపీఐ(ఎం) పార్టీల మధ్య ద్విముఖ పోటీ నెలకొన్న విషయం కూడా తెలిసిందే. ఎన్నికలలో కచ్చితంగా డబ్బు, మద్యం ప్రభావం తీవ్రంగా ఉంటదని గతంలో ఎన్నడూ చూడని విధంగా భద్రాచల నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ భద్రాచల నియోజవర్గంలో సంప్రదాయంగా ఎర్రజెండా పార్టీలకు ఉన్నటువంటి ఓటు బ్యాంకు చెక్కుచెదరకపోగా గత రెండు రోజుల నుండి నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న రాజకీయ పరిణామాలు అనూహ్యంగా మార్పులు చెంది నోటు కట్టలకు మందు సీసాలకు ప్రలోభ పడకుండా ఎన్నికలలో పోరాటాలు చేసి అభివృద్ధిని సాధించే సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్యను గెలిపించాలని ఓటర్లు సిద్ధమైనట్టుగా వివిధ స్వచ్ఛంద సంస్థలు కొన్ని పత్రిక విలేకరులు నిర్వహించిన సర్వేలో తేటతెల్లమైంది. ప్రధానంగా పోటీలో ఉన్న ముగ్గురు అభ్యర్థులలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యువకుడు కావడంతో పాటు ప్రత్యేకించి సున్నం రాజయ్య, కుంజా బొజ్జిల పరిపాలన చూసిన భద్రాచలం వాసులు ఇటీవల కాలంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేస్తున్న అరాచక అవినీతి పాలనతో విసిగిపోయి ఈ ఎన్నికలలో తిరిగి సీపీఐ(ఎం)ని గెలిపించుకుంటేనే భద్రాచలం నియోజవర్గం సస్యశ్యామలంగా ప్రశాంతంగా ఉంటదని అంచనాక వచ్చినట్టు స్పష్టమవుతుంది. గత చరిత్రలు చూసిన కూడా రాష్ట్రవ్యాప్తంగా అనేక నియోజకవర్గాలలో డబ్బు, మద్యం అధికారంతోపాటు అనేక రకాల ప్రభావాలు ఉన్నప్పటికీ భద్రాచలం నియోజకవర్గంలో మాత్రం సీపీఐ(ఎం)కి సైలెంట్ ఓటింగ్ జరిగి ఆ పార్టీ అభ్యర్థులు గెలుపొందిన సందర్భాలు ఉన్నాయన్న విషయం తెలీదు కాదు. ఈ ఎన్నికల్లో కూడా అదే పునరావృతం అవుతుందని భద్రాచల నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే సైలెంట్‌గా గ్రామ గ్రామాన సీపీఐ(ఎం)కే ఓటు వేయాలని తీర్మానాలు కూడా చేసుకున్నట్టు తెలుస్తుంది.

ఎన్నికల ప్రచారంలోనూ వివక్షత చూపిన బీఆర్ఎస్-కాంగ్రెస్ నాయకత్వం

ఎన్నికల ప్రచారంలో కూడా కేవలం సీపీఐ(ఎం) పార్టీకి చెందిన జాతీయ స్థాయి నాయకులైన మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్, భట్టా చర్య, బృందాకారత్, కేరళ పోలిట్ బ్యూరో సభ్యులు విజయ రాఘవన్‌తో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, బి.వెంకట్, పోతినేని సుదర్శన్ రావు వంటి అగ్ర నేతలు మారుమూల వాజేడు గ్రామం నుండి భద్రాచలం వరకు ప్రచారం నిర్వహిస్తే బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉమ్మడి జిల్లాలో 9 నియోజకవర్గాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారే తప్ప భద్రాచలానికి రాలేదు. కాంగ్రెస్ పార్టీ కూడా అదే తరహాలో ఆ పార్టీ జాతీయ నాయకత్వం కొత్తగూడెం, మణుగూరు వరకే పరిమితమైంది. భద్రాచల పర్యటనకు రాలేదు. ఎన్నికల ప్రచారంలో కూడా భద్రాచలం నియోజకవర్గపై వివక్షత చూపిస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఈ ప్రాంత ప్రజలు బుద్ధి చెప్పి ఈ ప్రాంత ప్రజలతో విడదీయలేని అనుబంధాన్ని ఏర్పాటు చేసుకున్న సీపీఐ(ఎం)ని గెలిపించటానికి సిద్ధమయ్యారు. మరోసారి భద్రాచలం నియోజకవర్గం ప్రజలు పోరాటాల పార్టీకి పట్టం కట్టి భద్రాచలం సమగ్ర అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు సిద్ధమయ్యారని స్పష్టమవుతుంది.



ప్రజా సమస్యలపై పోరాడే శక్తులను

అసెంబ్లీకి పంపండి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్

నవతెలంగాణ-ములకలపల్లి

ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాలపై నిగ్గదీసి అడిగే ప్రశ్నించే సీపీఐ(ఎం) అభ్యర్థి పిట్టల అర్జున్ రావును ఓట్లు వేసి అసెంబ్లీకి పంపించాలని పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో పూసుగూడెం, మాదారం, కమలాపురం, జగనాధపురం, మూకమామిడి, కంపగూడెం మీదుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, మండల కేంద్రంలోని భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బి.వెంకట్ మాట్లాడుతూ..బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు గెలిచిన తర్వాత ఏ పార్టీలో ఉంటారో తెలియదని, వారు గెలిచినా అదే పార్టీలోనే ఉంటామని గ్యారెంటీ ఇస్తారని సవాలు విసిరారు. పార్టీ అభ్యర్థి గెలిస్తే సీపీఐ(ఎం) పార్టీలోనే ఉంటాడని మేము గ్యారంటీ ఇస్తున్నామని ప్రజలకి హామీ ఇచ్చారు. నేడు అసెంబ్లీలో కమ్యూనిస్టులు లేని లోటు దేవుడు లేని దేవాలయంగా ఉందని, ములకలపల్లి మండలం అంటేనే కమ్యూనిస్టుల గడ్డ అని, అశ్వారావుపేట నియోజకవర్గం సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడే శక్తి సామర్థ్యం పిట్టల అర్జున్ రావుకి మాత్రమే ఉందని అన్నారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ ఇచ్చే 500 నోటుకి ప్రజలు ఆశపడట్లేదని అశ్వరావుపేట నియోజకవర్గంలో ఎర్ర జెండా ఎగరవేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకి ప్రజలు ఓట్లు వేయడానికి సిద్ధంగా లేరని అన్నారు. మన భవిష్యత్తు మన పిల్లల భవిష్యత్తు ముందుకు సాగాలి అంటే కమ్యూనిస్టులని ఆదరించి ఓట్లు వేసి అసెంబ్లీకి పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, ఎం.జ్యోతి, ఎమ్మెల్యే అభ్యర్థి పిట్టల అర్జున్, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, నిమ్మల వెంకన్న, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, రవికుమార్, వెంకటేశ్వర్లు, నిమ్మల మధు, సోయం వీరస్వామి, ఆదినారాయణ, కుంజా రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



అందరి చూపు...బీఆర్ఎస్ వైపే

- సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష
- విప్ రేగా కాంతారావు

నవతెలంగాణ-బూర్గంపాడు

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. బూర్గంపాడు మండలం సారపాక గ్రామ పంచాయతీలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో అభివృద్ధి, సంక్షేమ పథ కాలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 60 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు గులాబీ జెండా అండగా ఉంటుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో అందరూ చూపు బీఆర్ఎస్ పార్టీ వైపు ఉందని ఆయన అన్నారు. సామాన్యులకు మేలు జరిగే విధంగా సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో రూపొందించారని ఆయన అన్నారు. రాష్ట్రం ప్రజా సంక్షేమ దిశగా ప్రయాణిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఆసరా పెన్షన్ అర్హులైన మహిళలకు స్వాభాగ్య లక్ష్మి పథకం కింద రూ.3000 అందిస్తారని ఆయన తెలిపారు. పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేయనున్నట్లు ఆయన తెలిపారు. రైతు బీమా, రైతు బంధు వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్‌తో పాటు వ్యవసాయాన్ని పండుగ మారిందని ఆయన పేర్కొన్నారు. పంట దిగుబడులు పెరిగాయని ఆయన అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, పార్టీ సారపాక పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాస్, పార్టీ యూనియన్ జిల్లా అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలి శ్రీహరి, పార్టీ నాయకులు చుక్కపల్లి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



కూనంనేని గెలుపు ఖాయం

- విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెం నియోజక వర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కూనంనేని సాంబశివరావు గెలుపు ఖాయమని మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు స్పష్టం చేశారు. మంగళవారం విద్యానగర్ కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడారు. కాంగ్రెస్, సీపీఐ(ఎం), సిపిఐ, ఎంఎల్, టీడీపీ, టీజేఎస్, ప్రజా పంథా బలపరుస్తున్న సిపిఐ అభ్యర్థి కూనమనేని సాంబశివరావు గెలుపు తద్యమన్నారు.

కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకత్వం అహర్నిశలు ఆయన గెలుపుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని, నాటి ప్రభుత్వం ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ వాటి అమలులో విఫలమైందని అన్నారు. కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి సాంబశివరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దయానంద్, జెబీ.బాలశౌరి, ధర్మారావు, రజియా బేగం, మౌలానా, సిపిఐ నాయకులు వాసిరెడ్డి మురళి, దళిత సంఘాల నాయకులు కూసపాటి శీను, మంద హనుమంతు, ఆంతోటి నాగేశ్వరరావు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

హోరెత్తించి ముగిసిన ప్రచారాలు

- ప్రధాన అభ్యర్థుల మధ్య పోటీ
- 'గుర్తు' గుర్తు కొచ్చేనా...?
- అభ్యర్థుల గెలుపు యువ ఓటర్ల చేతుల్లో



నవతెలంగాణ-కొత్తగూడెం

నవంబర్ 30 తేదీన జరగనున్న సాధారణ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థుల ప్రచారం మంగళవారంతో మునిసింది. ప్రచారాల్లో ప్రధాన అభ్యర్థులు చివరి రోజు జోరుగా ప్రచారం చేశారు. బైక్ర్యాలీలు, రోడ్ షోలు, ఇతర ప్రచార అస్త్రలు ముగిశాయి. ఎన్నికల తేదీ సమీపిస్తున్నది. గంటల్లో లెక్కలు వేసుకుంటు ప్రచారానికి కొత్త తెర తీయనున్నారు. అభ్యర్థి నేరుగా ఇంటింటికి వెళ్లి ఓటు అభ్యర్థించేందుకు ప్రయత్నిస్తున్నారు. మంగళవారం సాయంత్రం 4 గంటలలో ప్రచారం ముగిసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమస్యాత్మక ప్రాంతాలు కావడంతో జిల్లాలోని 5 నియోజక వర్గాల్లో పోలింగ్ 4 గంటలకే ముగియనుంది. కొత్తగూడెంలో ముఖ్యంగా ప్రధాన అభ్యర్థుల మధ్య పోటీ కనిపిస్తుంది.

కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికల్లో 30 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అధికార పార్టీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పోటీలో ఉండగా, గతంలో పోటీ చేసి ఓటమిపాలైన జలగం వెంకటరావు, కూనంనేని సాంబశివరావు పోటీలో ఉన్నారు. ప్రధానంగా ఈ ముగ్గురు అభ్యర్థుల మధ్య త్రిముఖ పోటీ ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. గతంలో జలగం వెంకటరావు 2014, 2018 రెండుసార్లు కారు గుర్తుపై పోటీ చేశారు. 2014లో గెలుపొందగా, 2018లో ఓటమి పాలయ్యారు. 2018లో హస్తం గుర్తు పై పోటీ చేసిన వనమా వెంకటేశ్వరరావు ఈ దఫా అధికార పార్టీ కారు గుర్తుపై పోటీలో ఉన్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్, టిడిపీ, సీపీఎం, సిపిఐ ఎంఎల్, ప్రజాపంథా, వైఎస్ఆర్ టిపీ పార్టీలు బలపరుస్తున్న సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కంకి కొడవలి గుర్తుపై పోటీలో ఉన్నారు. బీఎస్పీ, జనసేన, స్వతంత్ర అభ్యర్థులు ఉన్నప్పటికీ ప్రధానంగా వనమా, కూనంనేని, జలగం ముగ్గురు మధ్యనే పోటీ ఉంటుందని, ఇప్పటికే ఒకటి, రెండు, మూడు స్థానాల్లో ఎవరు ఉంటారో ప్రజల్లో జోరుగా చర్చలు జరుగుతున్నాయి.

'గుర్తు' గుర్తుకొచ్చానా....?

నవంబర్ 30వ తేదీ గురువారం జరుగు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీల అభ్యర్థులకు కేటాయించిన గుర్తులు ఓటర్లకు గుర్తుంటాయా...? అనేది సంశయంగా మారింది. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్న వనమా వెంకటేశ్వరరావు కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఇప్పటి వరకు ఆయన పలు దఫాలుగా ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రి పదవి కూడా చేపట్టిన విషయం విధితమే. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపైనే వనమా వెంకటేశ్వరరావు పోటీ చేసి గెలుపొందారు. గతంలో ఆయన గెలుపుకు కారణమైన హస్తం గుర్తు ప్రజల్లో ఇమిడి ఉంది. వనమా అంటేనే హస్తం అన్నట్లు పాతుకు పోయింది. ఆ సమస్యను అధిగమించి కారు గుర్తుగా మార్చుకునేందుకు పార్టీ శ్రేణులు తీవ్రంగా శ్రమించాల్సిన పరిస్థితి కనిపిస్తుంది. కాగా, 2014, 2018 ఎన్నికల్లో "కారు" గుర్తుపై పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు ఈసారి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. ఆయనకు "సింహం" గుర్తు కేటాయించారు. రెండు దఫాలుగా కారు గుర్తుపై పోటీ చేసిన ఆయన ఈసారి తన సింహం గుర్తును ఓటర్ల మెదడుల్లోకి ఎక్కించాల్సిన బాధ్యత ఆయన శ్రేణుల్లో ఉంది. ఇలా ఉండగా సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కంకి కొడవలి గుర్తు పై ఓటు వేయాలని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. సిపిఐ గత రెండు ఎన్నికల్లో బరిలో లేకపోవడంతో ఓటర్లలో "కంకి కొడవలి" గుర్తును ప్రచారంలో స్పష్టంగా గుర్తుండేలా తీసుకు వెళ్లాల్సి బాధ్యత ఆయా పార్టీలలో ఉంది.

కొత్తగూడెం నియోజకవర్గంలో గతంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పలు దఫాలుగా గెలిచారు. 2014లో జరిగిన ఎన్నికల్లో మొదటి సారి బీఆర్ఎస్ అభ్యర్థి జలగం వెంకటరావు కారు గుర్తుపై గెలుపొందారు. 2009లో జరిగిన ఎన్నికల్లో కూటమి సపోర్టుతో కంకి కొడవలి గుర్తుపై కూనంనేని గెలిచారు. కొత్తగూడెం నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ హస్తం గుర్తు ఓటు బ్యాంకు ప్రధానంగా ఉందని, ప్రస్తుతం ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుపై అభ్యర్థి లేకపోవడంతో హస్తం చేతిలో ఉన్న ఓటు బ్యాంకు సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు తరలించుకునేందుకు తీవ్రంగా కృషి చేయాల్సి ఉంటుందని తెలుస్తుంది. కాంగ్రెస్ ఓటు బ్యాంకు అంతా సుమారుగా 50, 70 సంవత్సరాల వయస్సున్నవారే ఎక్కువగా ఉండడం, గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు కావడంతో వారిని కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసే విధంగా ప్రయత్నించాల్సిన బాధ్యత మద్దతునిస్తున్న ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తల భుజస్కందాలపై ఉంది.

యువత చేతుల్లో అభ్యర్థుల గెలుపు

కొత్తగూడెం నియోజకవర్గంలో జరిగే ఎన్నికల్లో యువత అభ్యర్థుల గెలుపు శాసించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా బీఆర్ఎస్, సిపిఐ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, బీఎస్పీ. జనసేన లాంటి పార్టీలలో క్యాడర్ కలిగి ఉన్న యువత ఆయా పార్టీలకు ఓటు బ్యాంకు కీలకంగా మారింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపు విషయంలో యువతే కీలకంగా మారినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. దేశ, రాష్ట్ర రాజకీయ పరిణామాలను అవగతం చేసుకున్న యువత సరైన అభ్యర్థిని ఎన్నుకునే అవకాశం ఉంది. అదీకాక ఓటును నోటుకి అమ్ముకుంటే పడే ఓట్లు వారి భవిష్యత్తుకే ప్రమాదకరంగా మారే పరిస్థితి లేకపోలేదు. ఇలాంటి తరుణంలో నిశితంగా ఆలోచించి ఓటు వేయాల్సిన బాధ్యత నేటితరం యువతలో ఉంది. యువతను చైతన్యం చేసి ఓటు బ్యాంకును తమ పార్టీ అభ్యర్థికి వేయించుకునేందుకు ఆయా పార్టీలో నాయకులు, క్యాడర్ కీలక పాత్ర పోషించాలి.

ప్రచారానికి బ్రేక్...నోట్ల టాక్

నవంబర్ 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారానికి బ్రేక్ పడింది. ఇక పంపకాలకే తెరతీసే అవకాశాలు ఉన్నాయి. అన్ని చోట్ల నోట్ల కోసమే టాక్ నడుస్తుంది. ఇతర ప్రాంతాల్లో ఎంత పంపిణీ చేశారో తెలుసు కుంటున్నారు. ఇప్పటికే ఖమ్మం లాంటి పట్టణాలలో పోటీలో ఉన్న అభ్యర్థులు ఓటుకు రూ.3నుండి 5వేలు పంచారని ప్రచారం సాగుతోంది. ఈ తరుణంలో కొత్తగూడెం నియోజక వర్గంలో పంపకాల వైపు కొంత మంది ఆశాజీవులు చూస్తున్నారని తెలుస్తుంది. కాగా ఇటీవల మున్సిపల్ పరిధిలో పార్టీలు మారి అధికంగా ప్యాకేజీలు అందుకున్న కౌన్సిలర్లకి ఈ ఎన్నికల్లో పంపకాల విషయంలో ఎదురు దెబ్బలు తగిలే అవకాశాలు ఉన్నాయని, మరింత డిమాండ్‌గా ఓటరు అడిగే ప్రమాదం ఉందని ప్రచారం సాగుతోంది.

పోలింగ్ మెటీరియల్ పంపిణీకి అన్ని ఏర్పాట్లు

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా

నవతెలంగాణ-పాల్వంచ

29వ తేదీ పోలింగ్ మెటీరియల్ పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా తెలిపారు. నియోజకవర్గాలకు కేటాయించిన సిబ్బంది బుధవారం ఉదయం 6 గంటల కల్లా పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలని ఆమె సూచించారు. విధులు నిర్వహించే సిబ్బందికి ఎలాంటి మినహాయింపు లేదని, తప్పని సరిగా విధులకు హాజరు కావాలని, గైర్హాజరైతే ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం విధుల నుండి సస్పెండ్ చేయడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. పోలింగ్ మెటీరియల్ తీసుకున్న తదుపరి సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకొని 30వ తేదీన జరగనున్న పోలింగ్ ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు.

క్రైస్తవుల సంక్షేమానికి సీఎం ప్రత్యేక కృషి

నవతెలంగాణ-మణుగూరు



అన్ని మతాలకు ప్రభుత్వం సమ ప్రాధాన్యత కల్పిస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పినపాక నియోజకవర్గం పాస్టర్స్ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి రేగా హాజరయ్యారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ అన్ని మతాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపెట్ట వేస్తున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాల వారిని గౌరవిస్తూ ప్రభుత్వపరంగా పండగల నిర్వహిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుంది అన్నారు. రాష్ట్రంలో క్రైస్తవుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని అన్నారు.

హరిప్రియకే మద్దతు

- విలేకరుల సమావేశంలో మైనారిటీ నేతలు

నవతెలంగాణ-ఇల్లందు



నియోజకవర్గంలో మైనార్టీల అభ్యున్నతికి, సంక్షేమానికి కృషి చేసిన హరిప్రియ కే మద్దతు తెలుపుతున్నట్లు ముస్లిం మత పెద్దలు, మైనార్టీ నేతలు హిమాయత్తుల్లా, జానీ పాషా ఆజాం, ఇమామ్, జబ్బర్, మునాఫ్, ఘాజి, నబి అన్నారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తుంది దన్నారు. పేద మైనార్టీ వర్గాలకు అండగా ప్రభుత్వ పథకాలు ఉన్నాయన్నారు. కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని, దశాబ్దాలుగా చేయని పని బస్ డిపో, మెయిన్ రోడ్డు నిర్మింప చేశారని అన్నారు. ప్రజలతో మమేకమై ప్రజా సేవకు అంకితమయ్యారని కొనియాడారు. అనునిత్యం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ పార్టీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని హరిప్రియ నాయక్ కే పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు.

ముగిసిన ప్రచారం...ఎన్నికలకు సిద్ధం

నవతెలంగాణ-మణుగూరు

2023 పినపాక సాధారణ ఎన్నికల్లో ఎన్నికల ప్రచార హోరు మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు ముగిసింది. మంగళవారం పినపాక నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పీవో ప్రతిక్ జైన్ మాట్లాడుతూ...పినపాక నియోజకవర్గంలో ఒక కోటి 99 లక్షల 402 ఓటర్లు కలిగి ఉన్నారని, ఎన్నికల కోసం 244 బూత్‌లు సిద్ధంగా ఉన్నాయన్నారు. 120 ఎల్‌డబ్ల్యూ ఈ బూతులు 124 నాన్ ఎల్డబ్ల్యూఈ బూత్‌లు కలిగి ఉన్నాయని చెప్పారు. నాన్ ఎల్‌డబ్ల్యూకి ఒక పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక్కొక్క బూత్‌కి ఒక పోలీస్ కానిస్టేబుల్ విధి నిర్వహిస్తారని, ఎల్‌డబ్ల్యూ ఈ బూత్‌ల వద్ద ఎనిమిది మంది పోలీస్ అధిక సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలిపారు. 244 పోలింగ్ బూత్‌ల గాను 976 మంది సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. అదనంగా మరో 20 మంది సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. 25 రూట్‌లలో 55 బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వెబ్ క్యాస్ట్ కెమెరాలను 160 ఏర్పాటు చేయమన్నారు. 84 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. 29 ఉదయం 5 గంటల నుండి అందరికన్నా సౌకర్యాల సిద్ధంగా ఉన్నాయని సాయంత్రం వరకు రిపోర్ట్ పంపే వరకు సుమారు 3000 మందికి భోజనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ప్రలోభాలకు లోనుకాకండి

- ప్రజా సంక్షేమానికి పాటుపడే సీపీఐ(ఎం)ను గెలిపించండి

నవతెలంగాణ-చర్ల



బూర్జువ పార్టీలు ఎరచూపే ప్రలోభాలకు ఏ ఒక్కరూ లోను కాకుండా నిత్యం ప్రజ సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం)ను ఆదరించి భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం స్థానిక బివిఎస్ రామయ్య భవన్లో మండల కార్యదర్శి కారం నరేష్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అడ్డదారిలో సంపాదించి డబ్బులు సంచులతో వచ్చే బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను ఈనెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని ఆయన కోరారు. యువకుడు ఉత్సాహవంతుడు నిరుపేదల పట్ల నిరంతరం కష్టించి పని చేసే కారం పుల్లయ్యను గెలిపిస్తే బడుగు బలహీన వర్గాల సమస్యలపై పోరాడుతూ నిరుపేదలకు అండదండగా ఉంటాడని ఆయన తెలిపారు. కమీషన్లు అడ్డంగా సంపాదించిన గుత్తేదారులు బడా బడా వ్యాపారస్తుల అన్నదండలతో పోటీలో ఉన్న ఆ మూడు పార్టీల అసెంబ్లీ అభ్యర్థులను ఓడించి నిత్యం ప్రజలతో మమేకమవుతూ ఎన్నో ప్రజా పోరాటాలు చేసిన కారం పుల్లయ్యకు ఓటు వేసి అసెంబ్లీకి పంపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు బి.మధు, జిల్లా కమిటీ సభ్యులు కే.బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు మచ్చా రామారావు, పీ.సమ్మక్క, తాటి నాగమణి, దొడ్డి హరి నాగవర్మ, పామారు బాలాజీ, శ్యామల వెంకట్, డిగ్రెషన్ క్యాడర్ కొమరం కాంతారావు, నరసింహారావు, సాంబశివరావు, మడివి రమేష్ పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.



దుగ్గి కృష్ణ గెలుపును కాంక్షిస్తూ మోటార్ సైకిల్ ర్యాలీ

- ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

నవతెలంగాణ-ఇల్లందు

అసెంబ్లీ నియోజకవర్గం సీపీఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కరెంట్ ఆఫీస్ నుండి గోవింద్ సెంటర్ వరకు మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అంతరం జరిగిన సభలో అభ్యర్థి దుగ్గి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ తనకు ఓటు వేసి గెలిపిస్తే ఇల్లందు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని, పార్టీ ఫిరాయింపులకు పాల్పడనని అన్నారు. ఇల్లందు రెవెన్యూ డివిజన్, కోమరారం, బోడు, సుదిమళ్ళ కొత్త మండలాల ఏర్పాటు, సీతారామ ప్రాజెక్టు సాగునీరు అందించే కృషి, అసంఘటిత రంగ కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాల అమలు కృషి చేస్తానని అన్నారు. నా గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు ఈవీఎంలో మొదటి నెంబర్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ నబి, కుంట ఉపేందర్, ఆలేటి కిరణ్ కుమార్, తాళ్లూరి కృష్ణ, వజ్జ సురేష్, మన్యం మోహన్ రావు, కూకట్ల శంకర్, సర్వస్ కుమార్, వాసం రాము,ఖాదర్, అబ్బాస్ బోయిన శేఖర్, కొడెం బోస్, మొలుగు శ్రీనివాస్, కామ నాగరాజు, మహమూద్, రాందాస్, ఆర్పీ జే.రాజు, హరిలాల్, వెంకన్న, చంద్రు, గొబ్రియా, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | నవంబర్ 29-2023 | www.navatelangana.com

భద్రాచలం ప్రజలారా ఆలోచించండి

- అభివృద్ధి సంక్షేమాన్ని అందించే సీపీఐ(ఎం) కావాలా
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్

అవినీతి అరాచక బీఆర్ఎస్-కాంగ్రెస్ కావాలా



నవతెలంగాణ-భద్రాచలం

ఐదేండ్ల పాటు నియోజకవర్గ భవిష్యత్తుని మన తలరాతలను నిర్ణయించే ఓటు హక్కు వినియోగించుకునే ముందు భద్రాచలం నియోజకవర్గం ప్రజలారా ఒక్కసారి ఆలోచించి ఓటు వేయండని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం బండారు చంద్రరావు భవనం జరిగిన బూత్ స్థాయి నాయకుల సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భద్రాచల నియోజకవర్గంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నుండి ఏ ఒక్కరూ గెలిచిన ఆ పార్టీ గుంపులో ఒకరిగా మిగులుతారే తప్ప స్వతంత్రంగా వ్యవహరించే స్థాయి అవకాశం ఏమాత్రం ఉండదన్నారు. అదే సీపీఐ(ఎం) అభ్యర్థి గెలిస్తే అసెంబ్లీలో భద్రాచలం వాని వినిపించే ఈ ప్రాంత నేతగా నిలుస్తారన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యేగా ఉన్న పొదెం వీరయ్య ప్రతిపక్షంలో ఉన్నా కనుక నిధులు సాధించలేను అని వ్యాఖ్యానించడం అతని చేతకానితనానికి ఒక నిదర్శనం తప్ప అది వాస్తవం కాదన్నారు. ఎందుకంటే గతంలో ప్రభుత్వంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న ఇక్కడ గెలిచేటువంటి సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలు అసెంబ్లీలో పోరాడి నిధులు సాధించిన విషయాన్ని ఈ ప్రాంత ప్రజలు ఒక్కసారి గుర్తుచేసుకోవాలి అని కోరుతున్నా.. అదేవిధంగా మరో అభ్యర్థి బీఆర్ఎస్ పార్టీ తెల్లం వెంకట్రావు రాజకీయ జీవితంలో ఇప్పటికీ ఎన్ని పార్టీలు మారారో ఈ ప్రాంత ప్రజలకు తెలియంది కాదు. రేపు గెలిస్తే ఏ పార్టీలో ఉంటారో కూడా ప్రజలు ఊహించలేరన్న విషయం తెలీదు కాదు. రోజుకొక చొక్కాని మార్చినట్టు పార్టీలు మార్చే వెంకట్రావు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారంటే ఎవరైనా నమ్ముతారా..ఇదే సందర్భంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య గురించి కూడా ఆలోచించండి గతంలో పోలవరం ప్రాజెక్టుతో ఈ ప్రాంతానికి ముప్పు ఉందని పోరాటాలు చేసి 25 రోజులపాటు ఈ ప్రాంత ప్రజల కోసం జైలు జీవితం గడిపిన చరిత్ర పుల్లయ్యది అన్నారు. కరోనా సమయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయ నాయకులు పారిపోతే ప్రజలకు అండగా నిలిచి ఐసోలేషన్ సెంటర్ నిర్వహించి ప్రాణాలు తెగించి ప్రజలకు సేవ అందించిన చరిత్ర పుల్లయ్యది. ఇటువంటి కారం పుల్లయ్య గెలిస్తే ఐదు పంచాయతీల కోసం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఎంతటి పోరాటానికైనా సిద్ధపడతాడు ఈ ప్రాంత పరిరక్షణ కోసం కరకట్ట ఎత్తు పొడవు పెంచేదానికోసం తన ప్రాణాలు లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్షకైనా సిద్ధమవుతాడు. ఈ ఎన్నికల సందర్భంలో గతంలో ఈ ప్రాంతంలో పనిచేసిన ప్రజాప్రతినిధుల చరిత్రను కూడా ఒక్కసారి గుర్తు చేసుకోండి. కుంజ బొజ్జి, మీడియం బాబురావు, సున్నం రాజయ్య ఎమ్మెల్యేగా, ఎంపీలుగా ఉన్న కాలంలో భద్రాచలంలో మూడు వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేశాం. మిషన్ భగీరథ ద్వారా నీరందించాం.

డిగ్రీ, పీజీ కళాశాలలో ఏర్పాటు చేసుకున్నాం. 200 పడకల ఆసుపత్రిని సాధించు కున్నాం. నియోజకవర్గ వ్యాప్తంగా 1000 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంచాము. అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి అందేలాగా కృషి చేశాం. పేదవాళ్ళకి అనేక నివాస కాలనీలను ఏర్పాటు చేశాం. ఎక్కడ అవినీతి అరాచకం అనే పదాలకు చోటు లేకుండా స్వచ్ఛమైన పాలనను భద్రాచలం నియోజ కవర్గం ప్రజలకు 30 ఏళ్ల పాటు అందించామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే హయాంలో దళిత బంధువులు కూడా అవినీతి ఆరోపణలే సంక్షేమ పథకాలు సాధించలేరు అభివృద్ధికి నిధులు సాధించ లేరు, ఇటువంటి అసమర్ధ కాంగ్రెస్ పార్టీ మనకు అవ సరమా అదే విధంగా అరాచక వాదులను సెటిల్మెంట్ దందాలు చేసి అవినీతి సొమ్ముతో రాజభోగాలు అను భవించే అరాచక వాదులను చుట్టు పెట్టుకొని రోజు కొక పార్టీ మారుతున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంక ట్రావు మనకు అవసరమా ఆలోచించి ఈ ప్రాంత ప్రజలు విజ్ఞతతో ఓటు వేస్తారని సీపీఐ(ఎం) పార్టీ ఆశి స్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వరకు సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, లీలావతి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ తోనే ప్రజా సంక్షేమ, అభివృద్ధి

- ఎమ్మెల్యే అభ్యర్థి పాయం

నవతెలంగాణ-బూర్గంపాడు

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమ, అభివృద్ధి సాధ్య మవుతుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కృష్ణ సాగర్, బత్తుల నగర్ గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పాయం ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా స్వాగతం పలికి, హారతులు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమం సాధ్యంగా మారుతుందని ఆయన అన్నారు. ఈ నెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓట్లు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాలలో పాద యాత్ర చేసి, ఇంటింటి ప్రచారం నిర్వహించి, ఓట్లను ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, మాజీ జెడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గెంపూడి కృష్ణారెడ్డి, బాదం రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

30న వేతనంతో కూడిన సెలవు మంజూరు

- కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రియాంక అలా

నవతెలంగాణ-పాల్వంచ



ఈ నెల 30వ తేదీన జరగనున్న శాసనసభ ఎన్నికల సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల ఉద్యోగులకు 30వ తేదీన వేతనంతో కూడిన సెలవు మంజూరు చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా తెలిపారు. పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు ఎన్నికల సామగ్రి ఏర్పాట్లు చేయాల్సిన ఉన్నందున 29వ తేదీన సెలవు ప్రకటించినట్లు ఆమె పేర్కొన్నారు. 30వ తేదీన వ్యాపార సముదాయాలు, వివిధ పరిశ్రమలలో విధులు నిర్వహించే సిబ్బంది ఓటుహక్కు వినియోగానికి వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని పరిశ్రమలు, కార్మిక శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. ఫ్యాక్టరీలు, దుకాణాలు, సంస్థలలో పని చేస్తున్న ఉద్యోగులకు, కార్మికులందరికీ వేతనంతో కూడిన సెలవును గురువారం సార్వత్రిక ఎన్నికలలో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు వీలుగా సెలవు ప్రకటించినట్లు చెప్పారు. అలాగే పోలింగ్ విధులు నిర్వహించిన సిబ్బందికి మాత్రమే డిసెంబర్ 1వ తేదీన ప్రత్యేక సెలవు ప్రకటించామని ఆమె చెప్పారు.

ప్రజా గొంతుకును గెలిపించండి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-దమ్మపేట

నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం నిర్వహించి అశ్వరావుపేట సీపీఐ(ఎం) అభ్యర్థి పిట్టల అర్జున్ రావును 30వ తారీకు జరిగే ఎన్నికల్లో అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని పార్టీ మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, జిల్లా సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ అర్జున్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్జున్‌ని గెలిపించినట్లయితే మిగిలి ఉన్న పోడు భూములకు పట్టాలు ఇచ్చే విధంగా వచ్చే ప్రభుత్వంతో కొట్లాడి గిరిజనులకు పోడుపట్టాలు వచ్చే విధంగా కృషి చేస్తాడని తెలిపారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలు మాట్లాడే సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలు పేద ప్రజల న్యాయమైన డిమాండ్లు నెరవేరడం లేదని పేర్కొన్నారు. సమస్యలపై పోరాడే అర్జునుని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి కేశవరావు, ఎంద్రాతి అప్పారావు, చేనుబోయిన బ్రహ్మయ్య, గోపరాజు, నరసింహారావు, కొప్పుల శ్రీనివాసరావు, రావుల శోభన్ బాబు, జగపతి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాన్ని నీరుగార్చిన కాంగ్రెస్ పార్టీని ఓడించండి

- తెలంగాణ ఉద్యమ నేత తిప్పనసిద్దులు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

1969లో ప్రారంభమైన ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని నీరు గార్చిన కాంగ్రెస్ పార్టీని ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని తెలంగాణ ఉద్యమ నేత తిప్పన సిద్దులు అన్నారు. భద్రాచలం అసెంబ్లీ స్థానానికి బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న తెల్లం వెంకవ్రటావు విజయాన్ని కాంక్షిస్తూ సీతానగరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దులు మాట్లాడుతూ...2014లో ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ కెసిఆర్ ఉద్యమ పోరాటం ఫలితమేనని ఆయన అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలను అమలు చేసి అన్ని కులాల వారికి ప్రత్యేకమైన కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అభివృద్ధికి పునాది వేశారని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ముఖ్యర రాంబాబు అధ్యక్షతన జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ముక్కెర శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సూరిబాబు, ఆకుల సత్యనారాయణ, కల్లాకుల నరసింహారావు, జొన్నలగడ్డ సత్యనారాయణ, ముక్కెర లక్ష్మీపతి, ముక్కెర పథ్వి తదితరులు పాల్గొన్నారు.



పతి విజయాన్ని కాంక్షిస్తూ సతి ప్రచారం

- బంధువులతో అర్జున్ సతీమణి ధనలక్ష్మి ప్రచారం

నవతెలంగాణ-అశ్వారావుపేట

ఎన్నికల ప్రచారం పర్వం మంగళవారంతో ముగియడంతో పోటీలో నిలిచిన అభ్యర్థులు అందరూ ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ క్రమంలో ఎవరికి వారు విజయమే పరమావధిగా ప్రతీ ఓటరును ప్రసన్నం చేసుకున్నారు. ప్రజా సంఘాలు బలపరిచిన సీపీఐ(ఎం) అభ్యర్థి పిట్టల అర్జున్ ములపకలపల్లిలో పార్టీ శ్రేణులతో ప్రచారంలో పాల్గొనగా ఆయన సతీమణి ధనలక్ష్మి వారి బంధువులతో దమ్మపేటలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా

నవతెలంగాణ-పాల్వంచ



శాసనసభ ఎన్నికల్లో పోలింగ్ విధులు నిర్వహించే పీఓ, ఏపీఓ, ఓపీఓల కేటాయింపునకు మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా తెలిపారు. మంగళవారం ఐడీఓసీ మినీ సమావేశపు హాలులో ఎన్నికల సాధారణ పరిశీల ఎన్నికలకులు కమల్ కిషోర్ హరి కిషోర్, గణేష్ సమక్షంలో ఎన్నికల సంగం నియమావళి మేరకు నియోజకవర్గాలకు సిబ్బంది కేటాయింపునకు ఆన్లైన్ ద్వారా ర్యాండమైజేషన్ చేసినట్లు చెప్పారు. ఐదు నియోజకవర్గాల పరిధిలో సిబ్బంది, మైక్రో పరిశీలకులు కేటాయింపు చేసినట్లు చెప్పారు. జూలూరుపాడుకు మన జిల్లా నుండి, అదేవిధంగా భద్రాచలం నియోజకవర్గ పరిధిలోకి వచ్చే వెంకటాపురం, వాజేడు మండలాలు, ఇల్లందు నియోజకవర్గ పరిధిలోకి వచ్చే గార్ల, బయ్యారం, కామేపల్లి మండలాలలోని పోలింగ్ కేంద్రాలకు ములుగు, ఖమ్మం జిల్లాల నుండి సిబ్బందిని కేటాయింపు చేయనున్నట్లు చెప్పారు.

మన జిల్లా పరిధిలో ఉన్న 965 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది కేటాయింపుకు అన్ని శాఖల నుండి సేకరించిన సిబ్బంది జాబితా మేరకు కేటాయింపు చేస్తున్నామని చెప్పారు. అదనంగా 30 శాతం రిజర్వు సిబ్బందితో 5558 మంది జాభితా ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు చెప్పారు. నియోజకవర్గాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెన్ పవర్ మేనేజ్ మెంట్ అధికారి, డీఈఓ వెంకటేశ్వరచారి, జాతీయ సమాచార విజ్ఞాన కేంద్రం అధికారి సుశీల్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ప్రసాద్, రంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిజంగా ఓటు మురిగి పోవటం అంటే ఏమిటి?

నవతెలంగాణ-బోనకల్



ఇటీవల కొందరు వామపక్షాల అభ్యర్థులకు, ప్రజల తరపున నికరంగా నిలబడి ఉండే అభ్యర్థులకు ఓటు వేయమంటే, వాళ్లు మంచోళ్లే గాని గెలవరు కదా! వాళ్ళకి వేసిన ఓటు వృధా అయ్యిద్ది కదా! మురిగిపోయినట్టే కదా అని అంటున్నారు. ఇది వాస్తవం కాదు ఓటర్లు ఆలోచించవలసిన అవసరం సమయం వచ్చింది.

నిజంగా ఓటు మురిగిపోవడం అంటే ఏమిటి?

ఎంతో నమ్మకంతో మనం ఓటు వేసిన అభ్యర్థి గెలిచాక ప్రజా సమస్యలు పట్టించుకోకుండా స్వార్థ ప్రయోజనాలే చూసుకుంటుంటే, మనకు ఏదైనా అవసరం, ఆపద వస్తే సహాయం చేయకపోతే మన ఓటు వృధా అయినట్లు.అదేవిధంగా ఒక పార్టీ తరపున పోటీ చేశాడని మనం ఓటేసి గెలిపిస్తే, కనీస విలువలు పాటించకుండా వేరే పార్టీలోకి ఫిరాయించే వాడికి వేసే మనఓటు మునిగిపోయినట్లు.అంతేకానీ మనం ఓటు వేసిన అభ్యర్థి ఓడిపోయినంత మాత్రాన మన ఓటు మురిగిపోయినట్లు, వృధా అయినట్లు భావించకూడదు. మనం ఓటువేసిన అభ్యర్థి గెలిచినా, ఓడినా నిజాయితీగా, ప్రజా సేవలో నికరంగా పనిచేసేవాడు అయితే మన ఓటు సద్వినియోగమైనట్లు.అది అతనికున్న ప్రజాబలం ఎంతో తెలియజేస్తుంది. వాళ్ళు చేసే పోరాటాలకి, కార్యక్రమాలకి మన ఓటు బలాన్నిస్తుంది.గెలిచే అభ్యర్థులకు ఓటు వేయటం కాదు. మనకు ఉపయోగపడే వాళ్ళు, కష్టకాలంలో, మన అవసరాల్లో, మనతో ఉండే అభ్యర్థుల్ని గెలిపించుకుందా.గెలిచినా ఓడినా ఉద్యోగ ఉపాధ్యాయుల, కష్టజీవుల పోరాటాలకు, హక్కులకు అండగా నిలబడే అభ్యర్థులకు ఓటేద్దాం. అటువంటి వారిని గెలిపించుకుందాం. డబ్బు సంచులకు మద్యానికి అమ్ముడుపోకుండా వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఆలోచించి మనం ఓటు వేయటం వలన మనకు నిత్యం అండగా ఉండే వాళ్ళ ఎవరో, మన ఓట్లు వేయించుకున్న వాళ్లు వాళ్ల కోసమే ఆ పదవిని వినియోగించుకుంటున్నారా? ఆ పదవిని ఓటు వేసిన మనకోసం వినియోగిస్తున్నారా? అని ఆలోచించి ఓటు వేసినప్పుడు ఆ ఓటు విలువ ఎంతో మనకు అర్థమవుతుంది. మనము ఓటు వేయకపోతే మురిగినట్టు కాదు మనము ఓటు వేసిన ఆ ఓటు వేయించుకున్న వాళ్లు మనకోసం పనిచేయకపోయినా ఆ ఓటు మురిగినట్లే. అందువలన ప్రతి ఒక్కరూ బాగా ఆలోచించి ఓటు వేయవలసిన సమయం ఈనెల 30వ తేదీన వస్తుంది. ఆరోజు సరైన అభ్యర్థికి ఓటు వేసి ఓటు విలువ గుర్తించవలసిన అవసరం మనపైనే ఉంది.

ఎన్నికల ప్రక్రియ సజావుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

• జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-ఖమ్మం

ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తిచేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు, పోలీస్ కమీషనర్, వ్యయ పరిశీలకులతో కలిసి నోడల్ అధికారులు, ఎసిపిలు, సీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్లతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. పోలింగ్‌కు ముందు 72 గంటల ప్రోటోకాల్‌ను అమలు చేయాలన్నారు. ఇంటింటి ప్రచారానికి మాత్రమే అనుమతి ఉంటుందని, అదికూడా 5 గురికంటే ఎక్కువ మంది గుమికూడకుండా చేపట్టాలన్నారు. డబ్బు, మద్యం, ఉచితాల కట్టడికి పటిష్ట చర్యలు తీసుకోవాలని తలిపారు. ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టి, నిఘా బృందాలు అప్రమత్తతతో విధులు చేపట్టాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలను బట్టి టేబుళ్లు ఏర్పాటు చేయాలన్నారు. సహాయక కేంద్రం ప్రవేశం వద్ద ఏర్పాటుచేయాలన్నారు. ఏఎస్డి, మార్కెడ్ కాపీ ఇచ్చి అవగాహన కల్పించాలన్నారు. వాతావరణ పరిస్థితుల దష్ట్యా రెయిన్ ప్రూఫ్ టెంట్ లు ఏర్పాటుచేయాలన్నారు. సరైన వెలుతురు ఉండాలన్నారు. త్రాగునీరు, భోజనం ఏర్పాట్లు చేయాలని, మొబైల్ టాయిలెట్స్ సౌకర్యం చేయాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. 100 శాతం పోలింగ్ కేంద్రాల్లో సిసి



కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వాహనాల పాసులు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల సిబ్బందికి భోజనం, టిఫిన్, స్నాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. దివ్యాంగులు పోలింగ్ కేంద్రానికి రవాణాకు వాహనాలు సిద్ధం చేయాలన్నారు. పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి మద్యం షాపులు, బార్లు మూసివేయాలన్నారు. నిఘా బృందాలు అక్రమ మద్యం అమ్మకాలపై నిరంతర నిఘా పెట్టాలన్నారు. చెక్ పోస్టుల వద్ద ప్రభుత్వ, పోలీస్, ప్రయివేటు, అంబులెన్స్ అన్ని రకాల వాహనాలు తనిఖీ చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ప్రసాద్ రావు, నోడల్ అధికారులు, పోలీస్ అధికారులు, సీఆర్ఎఫ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి


జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి.గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్, ఎన్నికల సాధారణ పరిశీలకులు తుషార్ కాంత మహంతి, కానా రామ్, సతేంద్ర సింగ్, రిటర్నింగ్ అధికారులతో కలిసి ఆన్లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1,456 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మూడవ దశ ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బంది కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని, పోలింగ్ సిబ్బంది, పోలింగ్ కేంద్రం వద్ద నవంబర్ 29 రాత్రి బస ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, వైరా రిటర్నింగ్ అధికారి బి.సత్యప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్, ఖమ్మం రిటర్నింగ్ అధికారి ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, పాలేరు, మధిర, సత్తుపల్లి రిటర్నింగ్ అధికారులు ఎం. రాజేశ్వరి, జి. గణేష్, అశోజ్ చక్రవర్తి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేటిక్ అధికారి రాంప్రసాద్, ఇడిఎం దుర్గాప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలి

• ఉద్యమకారుల స్టీరింగ్ కమిటీ రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ కేవీ.కృష్ణారావు

నవతెలంగాణ-తల్లాడ

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన రావాలంటే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మెన్ డాక్టర్ కేవీ.కృష్ణారావు అన్నారు. మంగళవారం తల్లాడలో నిర్వహించిన ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ పార్టీ అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలందరూ తగిన గుణపాఠం చెప్పాలని



పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఉద్యమకారులకు పెద్దపీట వేసిందని, ఉద్యమకారులు సహకరించాలని కోరారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మట్ట రాగమయి కి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ చైర్మన్ బచ్చల పద్మాచారి, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు బుక్క రాంబాబునాయక్, రాయల రాము, బట్టు రాజేందర్, షేక్ మస్తాన్, షేక్ మమ్మద్, మీరా షేక్ నాగుల్ మీరా, శేఖర్, మీరా, పొట్టేటి బ్రహ్మారెడ్డి, కడప అనిల్, రావుల గోపిగౌడ్, సీతా కమారి తదితరులు పాల్గొన్నారు.

సాగర్ నీటితో చెరువులు నింపాలి

ఆంధ్రకు నీటిని నిలిపివేయాలి : సీపీఐ మండల కార్యదర్శి ఆనందరావు

నవతెలంగాణ-బోనకల్

సాగర్ నీటితో చెరువులు నింపాలని, ఆంధ్రకు నీటిని నిలిపివేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అధికారులను డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బోనకల్ బ్రాంచి కెనాల్ ను ఆయన మంగళవారం పరిశీలించారు. వైరా నది పరివాహక ప్రాంతమైన బోనకల్ మండలం సాగర్ నీరు అందక మిర్చి, వరి సాగు తీవ్రంగా దెబ్బతిని రైతులు నష్టాలపాలయ్యారన్నారు. రానున్నది వేసవికాలం కావడంతో చెరువులు నింపడంతో భూగర్భజలాలు పెరుగడంతో పాటు తాగు, సాగునీరుకు లోటుందన్నారు. ఆంధ్ర ఎన్ఎస్పీ అధికారులు సూచన మేరకు మండల అధికారులు వ్యవహరిస్తున్నారని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆంధ్ర అధికారులు ఇప్పటికైనా సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఏనుగు రవికుమార్, బోళ్ల ప్రసాదరావు, ఆకెన పవన్, సాధనపల్లి ఆమర్నాధ్, బొడ్డుపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

100 శాతం పోలింగ్‌కు ప్రజలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ గౌతమ్ -"ఓటరు చైతన్య యాత్ర"ముగింపు

నవతెలంగాణ-కల్లూరు

ప్రభుత్వం అనుకున్న లక్ష్యం ప్రకారం 100 శాతం ఓటింగ్ జరగాలని అందుకు అనుగుణంగా ఓటరు చైతన్య యాత్ర చేపట్టిన దంతాల సుధాకర్‌ను అభినందిస్తూ చైతన్య యాత్ర మంగళవారం ముగించారు. కల్లూరు మండలం చెన్నూరు కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు దంతాల సుధాకర్ చేపట్టిన "ఓటరు అవగాహన బైక్ యాత్ర" ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్ సమక్షంలో ఖమ్మంలో ముగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా ఈ ఓటర్ అవగాహన యాత్రను పదిరోజులపాటు జిల్లా వ్యాప్తంగా చేసిన ఉపాధ్యాయుడు దంతాల సుధాకర్‌ను అభినందించారు. అలాగే అందరూ ఓట్లు వేసి 100శాతం ఓటింగ్ వచ్చే విధంగా సహకరించాలని ప్రజలను కోరారు. సుధాకర్ మాట్లాడుతూ ఈనెల 17 న కల్లూరు తహసిల్దార్ సాంబశివుడు చేకల్లూరులో ప్రారంభించబడిన ఈ ఓటర్ అవగాహన యాత్ర, అవుట్ ఆఫ్ స్కూల్ టైం, సెలవు రోజుల్లో ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి మధిర, ఖమ్మం, వైరా నియోజకవర్గాలతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం అన్నపురెడ్డిపల్లి జూలూరుపాడు, సూర్యాపేట జిల్లా కోదాడ తదితర ప్రాంతాల్లో ఓటర్ అవగాహన యాత్ర మైక్ ద్వారా, కరపత్రాలు పంచడం ద్వారా, ఓటర్లు అవగాహన పరచడం జరిగిందని వివరించారు.

మధిర నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య 2,21,326

నవతెలంగాణ-బోనకల్

మధిర అసెంబ్లీ నియోజకవర్గంలో 2,21,326 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మధిర నియోజకవర్గ పరిధిలో మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, ముదిగొండ మండలాలు ఉన్నాయి. ముదిగొండ మండలంలో 48,157 మంది ఓటర్లు, చింతకానిలో 41,057 మంది ఓటర్లు, బోనకల్ మండలంలో 35,835 మంది ఓటర్లు, మధిరలో 56, 669 మంది ఓటర్లు, ఎర్రుపాలెంలో 39,608 మంది ఓటర్లు ఉన్నారు. ఈ నెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో తమ ఓటును ఈ ఓటర్లు వినియోగించుకోనున్నారు. అత్యధికంగా మధిర మండలంలో ఓటర్లు ఉండగా అత్యల్పంగా బోనకల్ మండలంలో ఓటర్లు ఉన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-తల్లాడ



ఎన్నికల ప్రచారానికి గడువు చివరి దశకు చేరుకోవడంతో సీపీఐ(ఎం) శ్రేణులు మండల వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు తాత భాస్కర్‌రావు మాట్లాడుతూ నోట్లతో ఓట్లు కొనే వాళ్లను ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఐదేళ్లకు జరిగే ఎన్నికల్లో పార్టీలు మార్చే రాజకీయ వ్యభిచారులను ధనంతో ఓట్లు కొనుగోలు చేసి దానికి రెండింతలు ప్రజాధనాన్ని దోచుకునే బూర్జువా ఏజెంట్లుగా పోటీ చేస్తున్న అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి మాచర్ల భారతి గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) శ్రేణులు పాల్గొన్నారు.

కుటుంబ పాలనకు చమర గీతంపాడుదాం

మధిర అభివృద్ధి భట్టితోనే సాధ్యం : డాక్టర్ లోకేష్ యాదవ్

నవతెలంగాణ-ఎర్రుపాలెం

బీఆర్ఎస్ పార్టీ అవినీతి అహంకార కుటుంబ పాలనకు చమర గీతం పాడుదామని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్‌యాదవ్ పిలుపు నిచ్చారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు పరుస్తామన్నారు. మధిర అభివృద్ధి మల్లు భట్టి విక్రమార్కతోనే సాధ్యపడుతుందని తెలిపారు. భట్టి విక్రమార్కను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, టిపిసిసి మెంబర్ సేలం ప్రతాపరెడ్డి, మాజీ భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, బండారు న రసింహారావు, శీలం శ్రీనివాస్‌రెడ్డి, అనుమోలు కృష్ణారావు, మల్లెల లక్ష్మణరావు, వేజెండ్ల సాయి, దేవరకొండ రాజీవ్ గాంధీ, తలుపురెడ్డి నాగిరెడ్డి, తదితరలు పాల్గొన్నారు.

తమ్మినేని విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం రూరల్



సీపీఐ(ఎం) పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని పలు గ్రామాల్లో సీపీఐ(ఎం) శ్రేణులు ఆయా గ్రామాల శాఖల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి నిజాయితీపరులకే పట్టం కట్టాలని,50 ఏళ్లుగా జెండా మార్చని తమ్మినేనికే ఓటు వేయాలని, తమ్మినేని నిజాయితీని, ఎర్రజెండా చరిత్రను ప్రజలకు తెలిపారు. ఈవీయంలో ఐదవ నెంబర్‌లో ఉన్న సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు డాక్టర్ బత్తినేని వెంకటేశ్వరరావు, సిద్ధినేని కోటయ్య, తమ్మినేని తనయుడు సంఘమిత్ర, నంద్ర ప్రసాద్, ఉరడీ సుదర్శన్‌రెడ్డి, పి.సంగయ్య, పిమోహన్‌రావు, తోట పెద్ద వెంకటరెడ్డి, నందిగామ కృష్ణ, యండపల్లి వెంకట్రామయ్య, వడ్లమూడి నాగేశ్వరరావు, యామిని ఉపేందర్, పెండ్యాల సుమతి, తమ్మినేని వెంకట్రావు, దొడ్డ వెంకటప్పయ్య, దొడ్డ చంద్రయ్య,కోర్ని వెంకయ్య,దొడ్డ ఉపేందర్, దొడ్డ వెంకన్న, దొడ్డ చిన్న బిక్షమయ్య, దొడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాలడుగు విజయం కోసం ఎర్రజెండాలతో కవాతు

నవతెలంగాణ-ముదిగొండ



సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపును కాంక్షిస్తూ మండలపరిధిలోని అమ్మ పేటలో పార్టీ కార్యకర్తలు మంగళవారం ఉదయాన్నే ఎర్రజెండాలతో (ప్రభాతభేరి) కవాతు నిర్వహించారు. గ్రామ వీధులలో తిరుగుతూ పాలడుగు భాస్కర్ ను గెలిపించాలని, సుత్తికొడవలి నక్షత్రంపై ఓట్లు వేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు ఊటుకూరి గోపయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో ఓట్లు కొనుక్కునేందుకు డబ్బు రాజకీయాలతో వస్తున్న బూర్జువ పార్టీ అభ్యర్థులను ఓడించి, పేదల పక్షాన నిలబడి పోరాడే సిపిఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్‌ను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల పోలింగ్‌లో సుత్తికొడవలి నక్షత్రం గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి పాలడుగు భాస్కర్‌ను ఎమ్మెల్యేను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వరరావు, నాయకులు ఎస్కే సైదులు, బొడ్డు రాంబాబు, ఊటుకూరి యాలాద్రి, సురేష్, రామారావు, ఊటుకూరి ఎలక్షన్, బాబు, పిచ్చయ్య దేగల లక్ష్మణ్, మునగాల గురవయ్య ఊటుకూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం)ను గెలిపించాలి

నవతెలంగాణ-కారేపల్లి



ప్రజాసమస్యలపై పోరాడే వైరా సీపీఎం అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించాలని మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో కారేపల్లి మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఉసిరికాయలపల్లి, అలియాతండా, దుబ్బతండా, మేకలతండా, ఎర్రబోడు, మాణిక్యారంలలో ఇంటింటికి వెళ్ళి మోడల్ ఈవీఎంతో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర లు మాట్లాడుతూ డబ్బుతో మన హక్కును కొనటానికి వస్తున్నారని వారికి ఓటుతోనే తగిన బుద్ధిచెప్పాలన్నారు. పోడు రైతులు, పేదలు తాము పడినఇబ్బందులు మరవద్దన్నారు. పేదలను పట్టించుకోని వారికి ఓటుతో తగిన బుద్ధిచెప్పాలని కోరారు. పాలకుల నిర్భంధాలు ఎదురించాలంటే సీపీఐ(ఎం) అండగా ఉండాలన్నారు. వైరా నియోజవర్గ సీపీఎం అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ బన్సీలాల్, సీపీఐ(ఎం) నాయకులు దాసరి మల్లయ్య పచ్చిపాల నర్సయ్య, దాసరి సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రాగమయిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కల్లూరు

అసెంబ్లీ ఎన్నికలు సంబంధించి ప్రచార కార్యక్రమం మంగళవారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం ఉధృతం చేసి కాంగ్రెస్ అభ్యర్థి మట్ట రాగమయిని గెలిపించాలని కార్యకర్తలు, నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అన్ని గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలతో మార్మోగింది. మంగళవారంతో ప్రచార కార్యక్రమం ముగియటంతో కార్యకర్తలు నాయకులు సర్వం వడ్డీ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాతోండా సర్పంచ్ ధరావత్ మోహన్ నాయక్, అనేక గ్రామాల్లో నాయకులు పాల్గొన్నారు.

నోట్లు ఎవరిచ్చినా తీసుకోండి... ఓట్లు సీపీఐ(ఎం)కు వేయండి

- అమ్ముడుపోయే అవకాశవాదులను ఓడించాలి
- ఎర్ర జెండా ముద్దు బిడ్డ భూక్యా వీరభద్రంను గెలిపించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు



నవతెలంగాణ-వైరాటౌన్

నోట్లు ఎవరు ఇచ్చినా తీసుకుని ఓట్లు సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంకు వేయాలని, అమ్ముడుపోయే అవకాశవాద రాజకీయ నాయకులను ఓడించాలని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల పక్షాన పోరాడే సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి లీలా సుందరయ్య నగర్, సోమవారం, గండగలపాడు, కొష్టాల గ్రామాలలో వైరా అసెంబ్లీ సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో భూక్యా వీరభద్రంకు పూలమాలలు వేసి, వీర తిలకం దిద్ది, హారతి ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన పలు సభలలో బొంతు రాంబాబు మాట్లాడుతూ కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉంటే పేద ప్రజలు, రైతులు, బుడుగు బలహీన వర్గాల పక్షాన మాట్లాడతారని, ప్రభుత్వం చేసే అవినీతి, అక్రమాలను బయటపెడతారని, ప్రభుత్వంతో పోరాడి సమస్యలను పరిష్కరిస్తారన్నారు. నోట్లు ఇచ్చి ఓట్లు కొనుక్కొని కోట్లకు అమ్ముడు పోయే వారిని ఓడించాలని, సిపిఐ(ఎం) ఓటు వేస్తే ఓటు విలువ, గౌరవం పెరుగుతుందని, అవినీతి సొమ్ముతో గెలిచి, ఎమ్మెల్యే పదవిని అమ్ముకునే వారికి ఓట్లు వేయొద్దని, పోరాట యోధుడు, ఎర్రజెండా ముద్దు బిడ్డ భూక్యా వీరభద్రంను ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బోడేపూడి ఎమ్మెల్యేగా చెసినప్పుడు పేదలకు ఇళ్లు కట్టించాడని, తర్వాత కాలంలో వైరా మండలంలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని, నాటి నుంచి నేటి వరకు పేద ప్రజలకు, రైతులకు అండగా ఎర్రజెండా ఉన్నదని గుర్తు చేశారు. భూక్యా వీరభద్రానికి పోరాట చరిత్ర ఉన్నదని, పోడు పోరాటంలో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాడని తెలిపారు. వామపక్ష అభిమానులు, లౌకిక, ప్రజాస్వామ్య వాదులు ప్రజలు ఆలోచించాలి స్థిరమైన అభివృద్ధి సాధించడానికి, నీతివంతమైన పరిపాలన అందించటానికి, పాలకవర్గం చేసే తప్పులను ప్రశ్నించడానికి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. అభ్యర్థి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తున్న తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో ప్రజా గొంతుక అవుతానని, ప్రజలకోసం ప్రభుత్వంతో పోరాడుతానని, అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, మల్లెంపాటి వీరభద్రరావు, ఇమ్మడి సుదీర్, మల్లెంపాటి రామారావు, మచ్చా మణి, బొంతు సమత, గుడిమెట్ల రజిత, హరి వెంకటయ్య, గుమ్మా నరసింహారావు, గుడిమెట్ల మోహనరావు, కొంగర సుధాకర్, మాడపాటి మల్లికార్జున్, హరి వెంకటయ్య, బెజవాడ వీరభద్రం, గొల్లపూడి ప్రకాశరావు, సామినేని గోవిందరావు, నారికొండ అమరేందర్, ఓర్సు సీతారాములు, తోట కృష్ణవేణి, బందెల అమతమ్మ, మల్లెంపాటి ప్రసాదరావు, కిన్నెర మోతి, బొడ్డు నారాయణ, చిత్తారు మురళి, పల్లెబోయిన కృష్ణ, పుచ్చకాయల రామయ్య, పాపగంటి రాంబాబు, గుమ్మా వెంకట సాయి లక్ష్మి, చిత్తారు అనూష, దుద్దుకూరు కష్ణవేణి, పల్లెబోయిన కనకదుర్గ, వడ్లమూడి మధు, రుద్రాక్షల నర్సింహచారి, దెవబత్తిని లక్ష్మీతులసి, సుంకర సుజిత్, సుంకర బాబురావు, రాయల విజయ, రాయల పురుషోత్తం, రాయల అలేఖ్య, ఓర్సు వెంకట్, మాడపాటి రామారావు, యనమద్ది రామకృష్ణ, దెవబత్తిని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై కొట్లాడేది ఎర్రజెండానే

- మధిర సీపీఐ (ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్‌ని గెలిపించాలి
- జిల్లా సీనియర్ నాయకులు సామినేని
- చింతకాని మండలంలో భారీ బైక్ ర్యాలీ



నవతెలంగాణ-చింతకాని

ప్రజా సమస్యల పరిష్కారం కోసం కొట్లాడేది ఎర్రజెండా మాత్రమేనని సిపిఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు సామినేని రామారావు అన్నారు. మంగళవారం సిపిఐ(ఎం) మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ చింతకాని మండలంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాతర్లపాడులో పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సామినేని రామారావు జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సామినేని రామారావు, మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ పేదలు బడుగు బలహీన వర్గాలు మహిళలు గిరిజన మైనార్టీల హక్కుల కోసం పోరాడుతున్నది సిపిఐ(ఎం) మాత్రమే అన్నారు. శాసనసభలో ప్రజా సమస్యలపై గళమెత్తి మాట్లాడేది కమ్యూనిస్టులేనని, శాసనసభలో కమ్యూనిస్టులు ఉంటేనే ప్రజా సమస్యలపై నిలదీయటానికి అవకాశం ఉంటుందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ సభ్యులు స్వార్థ ప్రయోజనాలకు కాంట్రాక్టుల కోసం కొట్లాడుతున్నారని తెలిపారు. వారిని ఓడించి సిపిఐ(ఎం) మధిర అభ్యర్థి పాలడుగు భాస్కర్‌ను గెలిపించాలని కోరారు. ఈ ర్యాలీలో పార్టీ మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకి రాములు, తోటకూర వెంకట నరసయ్య, ఆలస్యం రవి, నన్నక కృష్ణమూర్తి, రాచబంటి రాము, బల్లి వీరయ్య, మద్దిన్ని బసవయ్య, కాటబత్తిన వీరబాబు, షేక్ జానీమియా, లింగం కోటేశ్వరరావు, వాకా సీతారామరెడ్డి, కూచిపూడి బుచ్చిబాబు, పంగ గోపయ్య, పులియజ్ఞ నారాయణ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాలడుగు భాస్కర్ గెలుపును కాంక్షిస్తూ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-ముదిగొండ



సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ గెలుపును కాంక్షిస్తూ సిపిఐ(ఎం) ముదిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ద్విచక్ర వాహనాల ర్యాలీని పార్టీ జిల్లా నాయకులు, మండల ఇన్చార్జి బండి పద్మ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలంటే డబ్బుల మయమైన ఈ రోజుల్లో ప్రజా సంక్షేమం కోసం పనిచేసే ప్రజాప్రతినిధులు కరువయ్యారన్నారు. సిపిఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ విద్యార్థి దశ నుండి ఎన్నో ప్రజా, కార్మిక పోరాటాల ద్వారా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేసి విజయాలు సాధించారన్నారు. పాలడుగు భాస్కర్ లాంటి ఉద్యమ నాయకులను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మధిర నియోజకవర్గ ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి జరిగిందన్నారు. గురువారం జరిగే ఎన్నికల పోలింగ్లో సిపిఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ గుర్తు సుత్తికొడవలి నక్షత్రంపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని బండి పద్మ కోరారు. అనంతరం పెద్దమండవ, బాణాపురం, కమలాపురం, పమ్మి వల్లాపురం, అమ్మపేట, వనంవారికిష్టాపురం, చిరుమర్రి, ముదిగొండ, యడవల్లి, కట్టకూరు గోకినేపల్లి గ్రామాల్లో భారీ సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, వైస్ఎంపీపీ మంకెన దామోదర్, నాయకులు మందరపు వెంకన్న, టిఎస్. కళ్యాణ్, వేల్పుల భద్రయ్య, ఇరుకు నాగేశ్వరరావు, కందిమల్ల తిరుపతి, మరికంటి వెంకన్న, కోలేటి ఉపేందర్, సామినేని రామయ్య, యండ్రపల్లి రవికుమార్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు బట్టు రాజు, మెట్టెల సతీష్, రేఖ వీరబాబు, వేల్పుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



సండ్రా గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

కల్లూరు : బీఆర్ఎస్ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య విజయానికాక్షిస్తూ మంగళవారం ప్రచార కార్యక్రమానికి ముగింపు రోజులవడంతో మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి చెందిన సర్పంచ్ ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. పుల్లయ్య బంజర గ్రామ నాయకులు మాజీ సొసైటీ అధ్యక్షుడు పెదబోయిన మల్లేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ బోబొలు లక్ష్మణరావు, పెద్ద బోయిన నారాయణ, తూర్పులోకారం సర్పంచ్ నాగేంద్రమ్మ, పడమటి లోకవారం సర్పంచ్ కళ్యాణపు కొండలరావు, చంటి పట్ల సర్పంచ్ గొల్లమందల ప్రసాదు, కాటమనేని వెంకటేశ్వరరావు, ఎర్రబోయినపల్లి సర్పంచ్ సింగ్ సాల పద్మ ప్రసాద్, లింగాల సర్పంచ్ దేవరపల్లి అరుణ, చెన్నూరు సర్పంచ్ లక్ష్మీకాంతమ్మ, యజ్ఞ నారాయణపురం సర్పంచ్ సూర్యనారాయణ, ముచ్చవరం సర్పంచ్ గంగవరం శ్రీనివాసరావు తదితర గ్రామాల్లో సండ్రను అధిక మెజార్టీతో గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్ విజయాన్ని ఎవరూ ఆపలేరు

- ఎంపీ, కొత్తగూడెం ఎలక్షన్ ఇన్‌చార్జి వద్దిరాజు రవిచంద్ర
- వనమా విజయాన్ని కాంక్షిస్తూ భారీ బైక్ ర్యాలీ



నవతెలంగాణ-పాల్వంచ

కొత్తగూడెం నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. కొత్తగూడెం, చుంచుపల్లి బైపాస్ రోడ్డు నుండి పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి వరకు ఎంపీ, కొత్తగూడెం ఎలక్షన్ ఇంచార్జి వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, ఎడవల్లి కృష్ణ బృందంతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ ర్యాలీలో అశేష జన వాహిని పాల్గొని ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా పది సంవత్సరాలు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, ప్రజలు ప్రత్యక్షంగా చూశారన్నారు. దేశంలోనే ఎక్కడా లేని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా చేపట్టారని అన్నారు. రైతుబంధు, భీమాలతో రైతులకు అనేక ప్రయోజనాలు జరిగాయని చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు వేల కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పించడంలో ఎంతో కృషి చేశారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి స్థానిక అభ్యర్థి వనమామ వెంకటేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నా 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో కొత్తగూడెం, పాల్వంచకు ఎంతో చేశానని నా తుది శ్వాస వరకు ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తానని, కేసీఆర్ ఆశీర్వాదం వల్ల నాలుగోసారి పోటీ చేసే అదృష్టం నాకు దక్కిందని అన్నారు. రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీలుగా ఉండేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కాబోతున్నాడని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఉన్న వెంకటేశ్వరరావును మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



పంపకాల్లో తీసివేతలు

- తేడా వస్తే బోర్లా పడ్డట్టే మింగడానికి లీడర్లు
- ఎదురుచూపులు

అందరకి అందడం కష్టమే?

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

బడా చోట లీడర్లు మండలంలో అంతా ఎంతో ఉత్కంఠంగా గత రెండు రోజులు నుండి ఎదురు చూస్తున్నారు. గత 5 సంవత్సరాల నుండి ఎన్నికల కోసం ఎదురు చూసిన నాయుకులకు కొంత మందికి నిరాశే ఎదురైందని పలువురు చోట లీడర్లు చర్చించుకుంటున్నారు. ప్రధానంగా రెండు పార్టీలు నాయుకులు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయుకులు ఓటర్లను కాపడుకోలేక గత పది రోజులు నుండి సతమతమౌతున్నారు. ఓటర్ నా వైపు వున్నడు అంటూ తీసుకుపోయి అధిష్టానం దగ్గర మెప్పు కోసం కండువాలు కప్పితే మరుసటి రోజు మీకు మేము తక్కువ కాదు అని అదే వ్యక్తికి మరో పార్టీ కండువా వేసి గ్రామాల్లో ప్రచారాలకు తిప్పుకుంటూన్నారు. ఇందెంటి అని అడిగిన లీడర్లను మీరు ఒక పార్టీలో కచ్చితంగా ఉంటారా అని ప్రశ్నిస్తున్నారు. అసలు గెలిచిన అభ్యర్థి గెలిచిన పార్టీలో ఉండటం లేదు మేము సామాన్య ఓటర్లము ఎవరు 500 కూలీ ఇస్తే వారి కండువా కప్పుకొని వారి వెంట వెళుతున్నామని వింత సమాధానాలు చెపుతున్నారని ఇరు పార్టీ నాయుకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది అంత ఒక ఎత్తు అయితే ప్రచారం గడువు దగ్గర పడటం గ్రామాల్లో ఓటుకి ఎంత పంపిణీ చేయాలని ఇరు పార్టీలు లెక్కలు వేసుకుంటూ ఓటర్ లిస్టు పట్టుకొని టిక్కులు పెట్టుకుంటున్నారు ఒక పార్టీ నాయుకులు. గ్రామాల్లో వర్గాలు ఉండటంతో డబ్బులు పంపిణీ మాకు ఇవ్వాలంటే, మాకు ఇవ్వాలని లేకుంటే ఓటర్లు అందరకి డబ్బు చేరవు అని ఎప్పటి నుండి డబ్బు కోసం కాపు కాసుకొని వున్నారని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికే ప్రధాన పార్టీలో బైక్ ర్యాలీలు చేయడం లీడర్లను కొనడం సమావేశాలకు వాహనాలు సమకూర్చి జనాలను తరలించడం ఖర్చులకు డబుల్ రాసుకొని డబ్బులు తెచ్చుకోవడం కొందరకి లెక్కల్లో తీసివేతలు కూడికల్లో తేడాలు వచ్చి ఎడ మొహం పెడ మొహం లా ఉండటం మండలంలో చోటుచేసుకున్న పరిణామాలు



వున్నాయి. ఇక మిగిలింది ఓటరు డబ్బు పంపకం మిగలడంతో నేనే అంటే నేను అని బడా చోట లీడర్లు పోటీ పడుతున్నారు. ఏది ఏమైనా పంపకాల్లో జేబుల్లో పెట్టుకునే లీడర్లు ఎక్కువ ఉండటం గత 20 రోజులు నుండి అటు ఇటు రెండు పార్టీలు కండవాలు వేసుకున్న వారిని ఇరు పార్టీలు పక్కన పెట్టే పరిస్థితికి వచ్చారని చోట రాజకీయ నాయకులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా గ్రామాల్లో 75 శాతం ఇవ్వాలా 100 శాతం ఓటర్లకు డబ్బు పంపిణీ చేయాలని రాజకీయ నాయకులు ఓటర్ లిస్టు పట్టుకొని తలలు వాసేలా ఆలోచనలో పడ్డారు. చివరకి పంపకాలు ఎలా జరుగుతాయో చూడాలని ఓటర్లు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



హోరాహోరీ ప్రచారాలతో

దద్దరిల్లిన భద్రాద్రి

నవతెలంగాణ-భద్రాచల రూరల్

అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి గడువు మంగళవారం చివరి రోజు కావడంతో ప్రధాన రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారంతో భద్రాద్రి హెూరెత్తిపోయింది. ప్రధానంగా భద్రాచలం పట్టణ కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో పాటు మహిళ ప్రదర్శనతో ఓటరును ఆకట్టుకునే ప్రయత్నాన్ని చేశారు. మరోపక్క కాంగ్రెస్, తెలుగుదేశం, సీపీఐ మిత్రపక్షల కూటమి ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కూడా నివాస ప్రాంతాలలో బూత్ కమిటీ ఆధ్వర్యంలో ప్రచార నిర్వహించారు. గత రెండు నెలల నుండి ప్రచారాలను నిర్వహిస్తున్న రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకట్టుకుండేందుకు అనేక రూపాలలో విశ్వ ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. అభ్యర్థుల భవిష్యత్తు నిర్ణయించేందుకు మరో 24 గంటల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో ఐదు సంవత్సరాలపాటు ప్రజాప్రతినిధిగా నిలవాలి అంటే ఈ 24 గంటలకే భావిస్తున్నట్టు తెలుస్తుంది. బలబలాలను ప్రదర్శిస్తూ నిర్వహించిన ఎన్నికల ప్రచారం ముగియడంతో ఇక ప్రలోభాల బాట పట్టారు. ఓటుకి నోటు ఇచ్చి గెలవాలని లక్ష్యంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఇప్పటికే కార్యకర్తల ద్వారా విస్తృత ఏర్పాట్లను చేస్తున్నట్టు తెలిసింది. ఆ పార్టీలకు చెందిన బూత్ స్థాయి కార్యకర్తలతో ఓటర్ల స్లిప్పులను సేకరిస్తూ ఆ పద్ధతిలో ప్రతి ఓటర్‌ను నగదు చేరే విధంగా ప్రయత్నాలను ముందరం చేస్తున్నట్టు తెలుస్తుంది.


మరోపక్క ఎన్నికల ప్రక్రియకు కావలసిన అన్ని రకాల వనరులను కూడా సమకూర్చుకునేందుకు బూత్ ఏజెంట్ల నుండి ఓటర్లను తరలించే వరకు కార్యకర్తలను సిద్ధం చేస్తున్నారు. దాదాపు రెండు నెలలపాటు పరావరిగా జరిగిన ఎన్నికల ప్రచారం ముగించడంతోపాటు మరో 24 గంటల్లో ఓట్ల ప్రక్రియ కూడా ప్రారంభం కన్ను నేపథ్యంలో ఈసారి ఎన్నికలు గతంలో ఎన్నడు లేని విధంగా అత్యధిక ఖరీదైన ఎన్నికలుగా నిలుస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

ప్రధాన ప్రత్యర్థులకు స్వతంత్రుల పోటు

- ఓట్లు చీలికతో జయాపజయాలపై తీవ్ర ప్రభావం
- 14 మంది పోటీ దారుల్లో 10 మంది స్వతంత్రులు

నవతెలంగాణ - అశ్వారావుపేట

అశ్వారావుపేట నియోజక వర్గం ఏర్పాటు అయిన నాటి నుండి ఇక్కడ ప్రధాన పోటీదారులకు స్వతంత్రులు బెడద తప్పడం లేదు. వీరు చీల్చే ఓట్లతో ప్రధాన పార్టీలకు ఓటముల తలపోటు తప్పడం లేదు. ఈ నియోజక వర్గం నుండి ప్రతీ ఎన్నికల్లోనూ 15 మందికి పైగా పోటీ పడుతుండగా ఇందులో అత్యధికులు స్వతంత్ర అభ్యర్థులకు కావడం మరో విశేషం. 2009లో 10 మంది పోటీ చేయగా 7 మంది, 2014లో 15 మంది నిలబడితే 11 మంది, 2018లో 12 మంది బరిలో ఉండగా 9 మంది, ప్రస్తుతం 2023లో 14 మంది తల పడుతుండగా 4 మంది గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ పార్టీల అభ్యర్థులు, 5 మంది నమోదు అయి, గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ పార్టీల అభ్యర్థులు, మరో అయిదుగురు స్వతంత్రులు ఏ కావడం విశేషం. 2009లో 1,53,271 ఓట్లకు గాను 1,25,344 ఓట్లు పోల్ అయ్యాయి. ఈ ఎన్నికల్లో ముగ్గురు ప్రధాన అభ్యర్థులకు 1,07,003 ఓట్లు పోల్ అవగా ఏడుగురు స్వతంత్రులు 18,314 ఓట్లు ను చీల్చారు. 2014లో మొత్తం 1,67,503 ఓట్లకు గాను 1,43,782 ఓట్లు పోలయ్యాయి. ఇందులోనూ నలుగురు ప్రధాన ప్రత్యర్థులకు 1,26,480 ఓట్లు రాగా 10 మంది స్వతంత్రులు 16,027 ఓట్లు ను చీల్చారు. 2018లో మొత్తం 1,43,960 ఓట్లకు గానూ 1,24,747 ఓట్లు పోల్ అయ్యాయి. ఈ ఎన్నికల్లో సైతం నలుగురు ప్రధాన ప్రత్యర్థులకు



1,15,389 ఓట్లు రాగా మిగతా ఏడుగురు స్వతంత్రులు 8,929 ఓట్లను చీల్చారు. ఈ ఎన్నికల్లో సైతం నలుగురు ప్రధాన ప్రత్యర్థులతో పాటు మిగతా 10 మంది పోటీ పడుతున్నారు. ఈ సారి కూడా ఓట్లు భారీగా చీరే అవకాశం కనిపిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఓటరులో చైతన్యం పెంచేందుకే ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన భద్రాచలం నియోజకవర్గంలో ప్రజలు నిర్భయంగా ఓటు వేసేలా.. వారిలో మనో ధైర్యం నింపేందుకు భద్రాచలం పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసులు, 141 బెటాలియన్‌కి చెందిన సీఆర్‌పీఎఫ్ బలగాలతో మంగళవారం భద్రాచలం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం భద్రాచలం ఏఎస్పీ కార్యాలయం నుంచి పట్టణం లోని ప్రధాన కూడళ్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ పంకజ్ మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం నింపి ఎన్నికల్లో ఓటు వేసేందుకు వీలుగా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మావోయిస్టులు, ఇతర అసాంఘిక శక్తులు ప్రజలను పోలింగ్ ప్రక్రియలో పాల్గొనకుండా నిరుత్సాహపరిచే అవకాశం ఉన్నందున, ఎన్నికల సమయంలో తిరుగుబాటు కార్యకలాపాలు పెరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఫ్లాగ్ మార్చ్ ఎన్నిక ప్రక్రియ పట్ల విశ్వాసం, నైతికతను పెంచుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కచ్చితంగా మంచి అభిప్రాయాన్ని కలిగిస్తుందని, పోలింగ్ శాతం ఎక్కువగా ఉంటుందని, ఎన్నిక ప్రక్రియ పట్ల సానుకూల సందేశాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.

దళారులను దాటి ఓటర్లకు నోటు చేరేనా..?

నోటు తీసుకోకుండా ఓటు వేయాలని ప్రజలను చైతన్య పరుస్తున్న సీపీఐ(ఎం)

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

ఎన్నికల ప్రచారం ముగిసింది. ఇక మిగిలి ఉన్నది డబ్బుల పంపకం మాత్రమే. ఐదు సంవత్సరాలు అధికారం వస్తే వేల కోట్లు సంపాదించుకోవచ్చు అన్న ఆశతో వందల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులు సిద్ధమయ్యారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఐదు సంవత్సరాల పాటు రాజకీయ నిరుద్యోగులాగా బూర్జువ జండాలు మోస్తున్న ఆ పార్టీ స్థానిక కార్యకర్తలను దాటి ప్రజల వద్దకు డబ్బులు చేరేనా అన్నది 1,000 డాలర్ల ప్రశ్నగా మిగిలింది. ఇప్పటికే ప్రచార సందర్భంగా కార్యకర్తలకు ఇచ్చే రోజువారి కూలీల విషయంలోనే స్థానిక నాయకులకు



ఎన్నికలు ఇన్చార్జిలకు మధ్య తీవ్ర స్థాయిలో వివాదాలు జరుగుతున్న నేపథ్యంలో డబ్బు పంపిణీ విషయంలో మరింత వివాదాలు చెలరేగుతాయోనన్నా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బూతు ఇన్చార్జిల ద్వారానే ఆర్థిక లావాదేవులు జరగాలని స్థానిక నాయకులు డిమాండ్ చేస్తుంటే ఇన్చార్జి వ్యక్తిగత మనుషుల ద్వారానే ఈసారి డబ్బులు పంపిణీ జరగాలని అభ్యర్థులు భావిస్తున్నట్టుగా తెలుస్తుంది. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని స్థానిక నాయకులు చేతికి డబ్బు వెళ్ళకుండా ఇన్చార్జిగా వచ్చిన వారి వ్యక్తిగత కార్యకర్తల ద్వారా ఈ పంపిణీ వ్యవహారాలు చూడాలని ప్రధాన పార్టీ అభ్యర్థులు సిద్ధమయ్యారని తెలుస్తుంది. ఏదేమైనప్పటికీ రెండు నెలల నుండి జరిగిన ఎన్నికల ప్రచారం ఒక ఎత్తు అయితే రెండు రోజులపాటు జరిగే డబ్బుల పంపిణీ ఒక ఎత్తుగా నిలుస్తుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

ప్రజలు చైతన్యవంతంగా ఆలోచించి నోటు తీసుకోకుండా ఓటు వేయాలి

ఓటుకి రూ.500 ఇచ్చి మన ఐదు సంవత్సరాల భవిష్యత్తుని రాజకీయ నాయకులు కొనాలని చూస్తున్నారని అటువంటి వారి ప్రభావంలో పడకుండా భద్రాచల నియోజకవర్గ ఓటర్లు చైతన్యవంతంగా ఆలోచించి నోటు తీసుకోకుండా ఓటు వేసి పోరాడే వారికి పట్టం కట్టాలని సీపీఐ(ఎం) శ్రేణులు విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. గతంలో భద్రాచల నియోజవర్గంలో ఎప్పుడూ కూడా ఈ స్థాయిలో డబ్బుల ప్రభావం ఉండేది కాదని ఎంతో చైతన్యవంతమైన భద్రాద్రి ప్రజలను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కలుషితం చేస్తున్నాయని పార్టీ నాయకులు విమర్శిస్తున్నారు. గతంలో సిపిఐ(ఎం) ప్రజాప్రతినిధులు డబ్బులు పంచకుండా గెలిచి తమ పదవీకాలంలో డబ్బులు సంపాదించకుండా ప్రజాసేవకే అంకితం అయ్యారని గుర్తు చేశారు. ఓటుకి నోటు తీసుకుంటే ప్రశ్నించే అర్హత కోల్పోతామని భద్రాచలం ప్రజలు చైతన్యవంతంగా ఆలోచించి నిజాయితీ నిస్వార్థపరులకు ఓటు వేసి గెలిపించాలని పార్టీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి అభ్యర్థిస్తున్నారు. ప్రజా సంక్షేమం కోసం పోరాడి నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో ఎన్నికల బరిలో దిగుతున్న సీపీఐ(ఎం) ధన బలంతో ఓట్లను కొనుగోలు చేసి గెలవాలని చూస్తున్న బూర్జువ రాజకీయ పార్టీల మధ్య నెలకొన్న పోటీలో ఈ ప్రాంత ప్రజలు ఎవరికి పట్టం కడతారో తెలియాలంటే డిసెంబర్ మూడు దాకా ఆగాల్సిందే.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
14
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | నవంబర్ 28-2023 | www.navatelangana.com

మారిన ఓటరు నాడి...



- పుల్లయ్య విజయ అవకాశాలపై రాజకీయ వర్గాల్లో చర్చ

నవతెలంగాణ-దుమ్ముగూడెం

భద్రాచలం అసెంబ్లీ స్థానం సీపీఐ(ఎం) పార్టీకి కంచుకోట. ఈ నియోజకవర్గంలో పది పర్యాయాలు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తే 8 సార్లు కమ్యూనిస్టు పార్టీలకు చెందిన ముర్ల ఎర్రయ్య రెడ్డి, కుంజ బొజ్జి, సున్నం రాజయ్యలు విజయ ఢంకా మోగించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు చట్టసభల్లో ఈ ప్రాంత సమస్యలను గలమెత్తి మా నియోజకవర్గాలను మా ప్రాంతాలను అభివృద్ధి చేయాలని పాలక ప్రభుత్వాల మెడలు వంచి భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచిన ఘనత వారికి దక్కుతుంది. వారి రాజకీయ వారసుడిగా ఈ నెల 30వ తేదీన జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న నవ యువకుడు కారం పుల్లయ్య సీపీఐ(ఎం) పార్టీ పూర్తి కాలపు కార్యకర్తగా భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా నిర్వహించిన అనేక పోరాటాలకు ముందు వరుసలో ఉన్నారు.

మారుతున్న ఓటరు నాడి : అసెంబ్లీ ఎన్నికలకు 24 గంటలు మాత్రమే సమయం ఉండటంతో ఓటరు నాడి మారిందనే చెప్పవచ్చు. రాజకీయ పార్టీలు ఇచ్చే మద్యం, డబ్బులకు లొంగి వారికి ఓటు వేస్తే గెలిచిన తర్వాత మనల్ని పట్టించుకోరు అనే మీ మాంసలో ఓటరు ఆలోచిస్తున్నాడు. ప్రజా సమస్యలపై అవగాహన కలిగి మన సమస్యలను చట్టసభల్లో మన గొంతుకగా వినిపించే నాయకుడిని చట్టసభలకు పంపించాలనే ఆలోచనలో పడ్డారు ఓటర్లు.

పుల్లయ్య విజయవకాశాలపై చర్చ : ఈ నెల 30వ తేదీన జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం అసెంబ్లీ స్థానం నుండి సీపీఐ (ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కారం పుల్లయ్య గెలుపు విజయవకాశాలపై ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ సాగుతోంది. పుల్లయ్య నామినేషన్ సందర్భంగా భద్రాచలం పట్టణం అరుణమయంగా మారడంతో పాటు కమ్యూనిస్టుల పూర్వ వైభవానికి బీజం పడింది. నామినేషన్ నాటినుండి సిపిఐ(ఎం), కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టీల మధ్య హెూరా హెూరిగా ఎన్నికల ప్రచారంతోపాటు రాష్ట్ర, కేంద్ర నాయకుల సభలు సమావేశాలు పోటాపోటీగా నిర్వహించారు. వాజేడు మండలంలో త్రిపుర మాజీ సీఎం మాణిక్ సర్కార్, దుమ్ముగూడెం చర్ల మండలాల్లో సిపిఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ నిర్వహించిన కార్నర్ సమావేశాలతో సీపీఐ (ఎం) పార్టీలో మరింత ఉత్సాహం నింపింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఏ పార్టీ నిర్వహించని బైక్ ర్యాలీని దుమ్ముగూడెం మండలంలో నిర్వహించిన తీరు చూసిన రాజకీయ పార్టీలు పుల్లయ్య గెలుపు విజయవకాశాలపై తీవ్ర సాగుతుంది అనే చెప్పవచ్చు.

ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ఎస్పీ వినీత్.జి

నవతెలంగాణ-కొత్తగూడెం

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి యుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కల్పించేలా జిల్లా పోలీసు శాఖ తరపున అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఎస్పీ వినీత్.జి ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం మంగళవారం సాయంత్రం 4 గంటల వరకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాలను ముగించడం జరిగింది. ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల ప్రక్రియ చాల కీలకమైనదని ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని ఈ సందర్భంగా తెలిపారు. రానున్న 48 గంటల్లో ఎలాంటి డబ్బు, మద్యం అక్రమ రవాణాకు పాల్పడితే ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు రూ.3,09,70,240లు నగదును, రూ.19,80,486ల విలువ గల 1820 లీటర్ల మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. రూ.68,86,000ల విలువ గల 238 కేజీల గంజాయిని సీజ్ చేసామని అన్నారు. రూ.1,45,000ల విలువ గల 2.635 కేజీల వెండిని, రూ.5,30,000ల విలువ గల 42 క్వింటాల పీడిఎస్ బియ్యాన్ని స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. రానున్న 48 గంటల్లో కూడా పోలీస్ అధికారులు, సిబ్బంది తనిఖీలు చేపడతారని తెలిపారు.



మహనీయుల జీవితాలను అధ్యయనం చేయాలి

- జ్యోతి రావు పూలే వర్ధంతి సభలో మాధవరావు

నవతెలంగాణ-ఇల్లందు

ఆధునిక భారతదేశ చరిత్రలో మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన ఉద్యమాలు సంస్కరణలు పోరాటాలు నేటి భారతదేశ నిర్మాణానికి పునాదులుగా మారాయని మహనీయుల జీవిత చరిత్రలను విద్యార్థులు అధ్యయనం చేయాలని డిగ్రీ కళాశాల సీపీడీసీ ప్రధాన కార్యదర్శి పులిగిల్ల మాధవరావు అన్నారు. మండలంలోని సుభాష్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మహాత్మా జ్యోతి రావు పూలే 133వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చరిత్ర విభాగము ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పోలారపు పద్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన మహాత్మ జ్యోతిరావు చిత్ర పటానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు.

ఈ కార్యక్రమం నిర్వాహకులు జి.శేఖర్, వైస్ ప్రిన్సిపల్ ఎస్.బిందుశ్రీ, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ కె.కిరణ్ కుమార్, బి.చెంచు రత్నయ్య, ఎస్.ఇంద్రాణి, తోడేటి రాజు, డాక్టర్ రమేష్, టి.సురేందర్, ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పై కంకర, ఇసుక కుప్పలు

- ప్రమాదాలకు గురవుతున్న ప్రజలు

నవతెలంగాణ-మణుగూరు



మండలంలోని రామంజవరం పంచాయతీ పరిధిలో కొత్త మల్లెపల్లి నుండి పగిడేరు వెళ్లే ప్రధాన రహదారిపై ఇసుక, కంకర కుప్పలు ఉన్నాయి. గత 50 రోజుల నుండి ఈ కుప్పలు ఉండడం వలన ద్విచక్ర వాహనదారులు, ట్రాక్టర్లు ఆటోలు స్కిడ్ అయ్యి ప్రమాద గురవుతున్నాయి. ప్రమాదానికి గురై తీవ్ర గాయాలైన సంఘటనలు ఉన్నాయి. రోజులు గడుస్తున్నా రోడ్డు నిర్మాణం పూర్తి చేయక పోవడంతో రోడ్డుపైనే ఉన్న కంకర, ఇసుక కుప్పల వలన ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు. వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది, అధికారులు, గుతేదారులు రోడ్డుపై ఉన్న కంకర తొలగించి ప్రమాదాలు నివారించాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.

ముగిసిన ప్రచారం

- 48 గంటల పాటు మద్యం షాపుల బంద్
- బయటి నేతలంతా స్వస్థలాలకు

నవతెలంగాణ-కొత్తగూడెం

అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టం ముగిసింది. మంగళవారం సాయంత్రం 4 గంటలకు జిల్లాలో ప్రచార పర్వానికి తెర పడింది. వీధుల్లో మైకుల హెూరు, ఇంటింటి ప్రచారం, పాటల సందడి నిలిచిపోయింది. ఈనెల 30న ఎన్నికల సందర్భంగా పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందే ప్రచారం ముగించాల్సిందే. ఇక ఓటర్లను ఎలాగైనా తమ వైపునకు మళ్లించుకునేందుకు అన్ని పార్టీలు ఇప్పటికే తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. మిగిలిన కొద్ది గంటల సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అభ్యర్థులు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులంతా తమ స్వస్థలాలకు వెళ్లాల్సి ఉంటుంది. మంగళవారం సాయంత్రం నుంచి 144 సెక్షన్ అమల్లోకి రానుంది. అలాగే 48 గంటల పాటు మద్యం షాపులను సైతం మూసేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. మంగళవారం సాయంత్రం 5 నుంచే 30వ తేదీ సాయంత్రం 5 వరకు సైలెంట్ పీరియడ్‌లో టీవీ, సోషల్ మీడియాలో ప్రకటనలకు అనుమతి లేదని, పత్రికల్లో వేసే ప్రకటనలకు ఎంసీఎంసీ (మోడల్ కోడ్ మీడియా కమిటీ) ముందస్తు అనుమతి పొంది ఉండాలని ఎన్నికల అధికారులు వెల్లడించారు. 119 నియోజకవర్గాల్లో పోలింగ్ కోసం ఎన్నికల అధికారులు చర్యలు చేపట్టారు. రాష్ట్రంలోని 8 జిల్లాల పరిధిలో 600కు పైగా పోలింగ్ కేంద్రాలను మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 5 నియోజక వర్గంలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే పోలింగ్ నిర్వహించనున్నారు. ఇప్పటికే జిల్లాలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కేంద్ర అదనపు బలగాలు మోహరించాయి.

మద్యం దుకాణాలు బంద్....

30వ తేదీన జరగబోవు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కొత్తగూడెం జిల్లా పరిధిలో ఉన్న అన్ని మద్యం దుకాణాలు, బార్లు, కల్లు డిపోలు మంగళవారం సాయంత్రం 04 గంటల నుంచి 30వ తారీకు పోలింగ్ ముగిసే వరకు మూసి ఉంచడం జరుగుతుందని జిల్లా అబ్కారీ అధికారి జానయ్య తెలిపారు.

ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుంటారని, ప్రజలు ఏమైనా పిర్యాదులు ఉంటే జిల్లా అబ్కారీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ 08744-242464 కు ఫోన్‌కు తెలపాల్సి ఉంటుంది.

కోల్ బెల్ట్ బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

నవతెలంగాణ-మణుగూరు



కోల్ బెల్ట్ ఏరియాలో బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కార్మికులకు మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఫిట్ సెక్రటరి నాగెల్లి టీబీజీకేఎస్ ప్రచారం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు, మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వూకంటి ప్రభాకర రావు అదేశానుసారంగా కొండాపురం భూగర్భ గని ఫిట్ సెక్రటరి నాగేళ్ళి, ఫిట్ కమిటీ సభ్యులు గని కార్మికులతో మాట్లాడారు. గత కాలంలో 58 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వంలో చేయలేని అనేక కార్మిక సంక్షేమ, అభివృద్ధి, నూతన హక్కులు సీఎం కేసీఆర్ పాలనలోనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఓర్‌మెన్ సురేష్, బంగారి పవన్, హాజీజ్, రాజేష్, రమేష్, మునిగెల నాగేశ్వర రావు, సతీష్ కుమార్, అజ్మీరా అశోక్, జి.ప్రసన్న కుమార్, ప్రవీణ్, అజ్మీరా వెంకటేశ్వర్లు, యస్.నవీన్ జహీర్, మహేష్, హుస్సేన్ రెడ్డి, కృష్ణ, ప్రేమ్ కుమార్, రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం

నవతెలంగాణ-మణుగూరు



నిరుపేద యువకుడికి అంత్యక్రియల కోసం దానధర్మ ట్రస్ట్ చైర్‌పర్సన్ గంటా రాదా ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసినట్లు మంగళవారం తెలిపారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చాపల మార్కెట్ ఏరియాలో సురేష్ అనే పేద యువకుడు అనారోగ్యంతో మరణించాడు. విషయము తెలుసుకున్న గంట రాధా వారి కుటుంబాన్ని పరామర్శించి, అంత్యక్రియల కోసం రూ.3000 ఆర్థిక సహాయం అందజేశారు. ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.



రేగా కే మా మద్దతు

నవతెలంగాణ-మణుగూరు

బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుని తెలంగాణ రాష్ట్ర అప్తాల్మిక్ అసిస్టెంట్, అప్తోమెట్రిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాసిపాక రాజేష్, ఉపాధ్యక్షులు కండె దేవేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 30 తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ఏకగ్రీవంగా తీర్మానించి పూర్తి మద్దతిస్తున్నట్లు పత్రాన్ని వారికి అందజేశారు. వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరికీ తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని బీఆర్ఎస్ పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని రేగా కోరారు.

పోలీస్ కవాత్

నవతెలంగాణ-మణుగూరు



2023 సాధారణ ఎన్నికల్లో విధులు నిర్వహించేందుకు మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. మంగళవారం స్థానిక డిఎస్పి కార్యాలయం నుండి వయా అంబేద్కర్ సెంటర్ పట్టణంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఎన్నికల కోసం మీకోసం పోలీసులు మేము ఉన్నామని డీఎస్పి రాఘవేంద్ర తెలిపారు. సురక్షితమైన స్వేచ్ఛ శాంతియుత ఎన్నికలను అందరం కలిసి నిర్వహించుకుందామన్నారు. ప్రజలందరూ కూడా ప్రశాంతంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్సైలు, అధిక సంఖ్యలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారాలు పూర్తి... పంపకాలు షురూ..!

నవతెలంగాణ-ముదిగొండ

తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్థానాలకు గురువారం ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం మంగళవారంతో ఎన్నికల ప్రచారాలు పరిసమాప్తమయ్యాయి. మధిర నియోజకవర్గంలో మూడు ప్రధాన పార్టీలు ఎమ్మెల్యే అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క, సిపిఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ మండలంలో ఎవరికి వారే ఎన్నికల ప్రచారాలు ముమ్మరంగా నిర్వహించారు. పల్లెల్లో ఎన్నికల ప్రచారాలు పూర్తికావడంతో పంపకాలు షురూ చేశారు. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తరపున ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు రాత్రి వేళలో పంపకాలు షురూ చేస్తున్నట్లు తెలిసింది. మండలంలో పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరపున ఓట్ల కోసం, నోట్లు ఇచ్చి ఓటర్లను ఆకర్షిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామ గ్రామాన రాత్రి వేళలో గుట్టు చప్పుడు కాకుండా వీధుల్లో తిరుగుతూ, ఇళ్లల్లోకి వెళ్లి ఓటుకి ఇంతని గుండుగుత్తాగా బేరమాడి కొంటున్నారని పల్లెల్లో గుసగుసలు గుప్పుమంటున్నాయి. ఓటుకి రూ. 2 వేలు చొప్పున పంపకాలు చేసినట్టు తెలిసింది. ఓటుకు నోటు కాకుండా నిజాయితీగా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల కమిషన్ ప్రజల్లో అవగాహన కల్పించింది.

మండలంలో48,156 ఓటర్లు

ముదిగొండ మండలంలో 48,156 ఓటర్లు ఉన్నారు. 18 సంవత్సరాల నిండిన, నూతన ఓటర్లు మండలంలో 1,326 ఉన్నారు. మహిళా ఓటర్లు 24,958 మంది, పురుష ఓటర్లు 23,197 మంది ఉన్నారు. వీరందరూ కూడా 28 లొకేషన్స్, 55 పోలింగ్ స్టేషన్లో గురువారం జరిగే ఎన్నికల పోలింగ్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి

నవతెలంగాణ-కొత్తగూడెం

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కల్పించేలా జిల్లా పోలీసు శాఖ తరపున అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసినట్టు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం మంగళవారం సాయంత్రం 4 గంటల వరకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాలను ముగించారు. ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల ప్రక్రియ చాల కీలకమైనదని ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని ఈ సందర్భంగా తెలిపారు. రానున్న 48 గంటల్లో ఎలాంటి డబ్బు, మద్యం అక్రమ రవాణాకు పాల్పడితే ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో వచ్చినప్పటినుండి జిల్లాలో ఇప్పటివరకు రూ.3,09,70,240లు నగదును, రూ.19,80,486ల విలువ గల 1820 లీటర్ల మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. రూ.68,86,000ల విలువ గల 238 కేజీల గంజాయిని సీజ్ చేసామని అన్నారు. రూ. 1,45,000ల విలువ గల 2.635 కేజీల వెండిని, రూ.5,30,000ల విలువ గల 42 క్వింటాల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. రానున్న 48 గంటల్లో కూడా పోలీస్ అధికారులు, సిబ్బంది తనిఖీలు చేపడతారని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీకి బీసీ సంఘాల మద్దతు



నవతెలంగాణ-ఖమ్మం

మహాత్మా జ్యోతిరావు పూలే 132వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్న బిసి సంఘాలు, బిసి సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కెవి.కృష్ణారావు అధ్యక్షతన ఐక్యమై తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కెసిఆర్ ప్రభుత్వం స్థానిక సంస్థ ఎన్నికలలో బిసిల రిజర్వేషన్ను 34 శాతం నుంచి 22 శాతానికి తగ్గించి బిసిల రాజకీయ ప్రాధాన్యత తగ్గించారన్నారు. అదేవిధంగా దళితులకు 10లక్షలు దళిత బంధు ఇచ్చి బిసిలకు మాత్రం ఒక లక్ష ప్రకటించి అవమానపర్చిన బిఆర్ఎస్ పార్టీ కి బుద్ధి చెప్పాలంటే ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా పది నియోజవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని బిసిలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.కృష్ణయ్య వర్గం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్, జాజుల శ్రీనివాస్ వర్గం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు బత్తిని మధుగౌడ్, మహాత్మ జ్యోతిరావు పూలే ఐడియాలజీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పెళ్లూరి విజయ్ కుమార్, ఎంబీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బాసాటి హనుమంతరావు, ఆర్.కృష్ణయ్య వర్గం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మేడేపల్లి కృష్ణమాచారి, జాజుల శ్రీనివాస్ వర్గం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బచ్చల పద్మాచారి, ఆర్.కష్ణయ్య వర్గం పుల్లారావు ముదిరాజ్, జాజుల శ్రీనివాస్ వర్గం రాసాల సతీష్ కుమార్యాదవ్, గునిగంటి వీరన్న, నవీన్, బీసీ సంఘం మహిళా నాయకురాలు దర్శి వరలక్ష్మి, తెలంగాణ ఉద్యమకారులు షేక్ అబ్దుల్ రెహమాన్, షేక్ మస్తాన్, శ్రీనివాస్ నాయక్, భట్టు రాజేంద్ర నాయక్, దొడ్డ శ్రీనివాస్రెడ్డి, లక్ష్మణ్, ప్రణయ్, సాయి గోపి, ఐ .నరసింహారావు, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభాలకు లోను కాకుండా ఓటు వేయాలి

- ఎస్పై ఈ.రతీష్

నవతెలంగాణ - ఆళ్ళపల్లి



ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆళ్ళపల్లి మండలంలోని ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా, భయ భ్రాంతులకు గురి కాకుండా ఎన్నికల కేంద్రాలకు వచ్చి స్వచ్ఛందంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై ఈ.రతీష్ పోలీస్ శాఖ తరపున ప్రజలకు మనో ధైర్యం కల్పించారు. ఈ మేరకు మంగళవారం ఎస్సై ఆధ్వర్యంలో గురువారం జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేకంగా వచ్చిన సీఆర్ పీయఫ్ బలగంతో ముందుగా మండలంలోని రాయిపాడు గ్రామం నుంచి అనంతోగు గ్రామం వరకు అలాగే ఆళ్ళపల్లి నుంచి పెద్ద వెంకటాపురం గ్రామం వరకు, సాయంత్రం మండల కేంద్రం నుంచి మర్కోడు గ్రామం వరకు "పోలీస్ రూట్ మార్చ్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నాయకుల కోసం వివిధ పార్టీల కార్యకర్తలు ఎన్నికలు ముగిసే వరకు ఎటువంటి గొడవలు పెట్టుకోవద్దని హెచ్చరిస్తున్నామన్నారు. జరగనున్న ఎన్నికలను బహిష్కరించాలని ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే ఓటర్లు భయపడొద్దని, అటువంటి వారి సమాచారం వెంటనే పోలీసులకు ఇవ్వాలని కోరారు. పోలింగ్ జరిగే రోజు పోలింగ్ స్టేషన్ పరిసరాల్లో ఉండే ఇండ్లలో బంధువులను, కొత్త వ్యక్తులను ఉంచుకోవద్దని, కుటుంబ సభ్యులు మాత్రమే ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ కె.ఉపేందర్, టీఎస్ఎస్ పీ సిబ్బంది పాల్గొన్నారు.

పేద ప్రజల తరపున పోరాడే సీపీఐ(ఎం)కు ఓట్లు వేయండి

సీపీఐ(ఎం) జిల్లా సభ్యులు కొండపల్లి శ్రీధర్

నవతెలంగాణ-చండ్రుగొండ



ఎల్లప్పుడూ కార్మికులకు, రైతులు, పేద ప్రజలు, అండగా ఉంటున్న సీపీఐ(ఎం)కు ఓటు వేయాలని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పేద ప్రజల కోసం పోరాడుతున్న పిట్టల అర్జున్ను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా సభ్యులు కొండపల్లి శ్రీధర్ కోరారు. మంగళవారం అశ్వరావుపేట నియోజకవర్గం సిపిఎం అసెంబ్లీ అభ్యర్థి పిట్టల అర్జున్ గెలిపించాలని మండలంలోని తిప్పనపల్లి, ఇందిరా నగర్, చంద్రుగొండ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల గురించి మాట్లాడే వారికి, ప్రభుత్వాలను నిలదీసే వారికి, అభివృద్ధి కోసం ప్రభుత్వాలను ప్రశ్నించే వారికి ఓటు వేయాలని కోరారు. రైతులు, కూలీలు వ్యాపారులు, పేద ప్రజల కోసం ప్రభుత్వాలతో పోరాడి సమస్యలను పరిష్కరించే వారిని గుర్తు చేశారు. పోడు పోరాటంలో జైలు శిక్ష అనుభవించినా పోరాటం ఆపలేని, వామపక్ష అభిమానులు, లౌకిక, ప్రజాస్వామ్య వాదులు, వ్యాపారులు, ప్రజలు ఆలోచించాలని, నీతివంతమైన పరిపాలన అందించటానికి, పాలకవర్గం చేసే తప్పులను ప్రశ్నించడానికి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. పార్టీలు ఫిరాయించిన వాళ్ళకు ఓటేద్దామా ? గెలిచిన, ఓడిన సీపీఐ(ఎం) పార్టీలోనే ఉన్న అభ్యర్థికి ఓటేద్దామా అని చైతన్యవంతమైన చండ్రుగొండ మండల ప్రజలు ఆలోచించాలని కోరారు. ప్రజా సమస్యల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధైర్యం, దమ్ము సిపిఐ(ఎం) పార్టీకి మాత్రమే ఉందని తెలిపారు. ప్రజలు, ఆలోచించాలని, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పైన ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఐలూరు రామిరెడ్డి, మండల కమిటీ సభ్యులు వేణు, రాజా, నాగులమీర, పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ - అశ్వారావుపేట

పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు.వివరాలు ఇలా ఉన్నాయి స్థానిక నందమూరి నగర్ కు చెందిన సోమలంక సత్యనారాయణ (80) బట్టల వ్యాపారం చేస్తుంటాడు. మంగళవారం తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి నుండి బట్టలు కొనుగోలు చేసుకుని తిరిగి వచ్చాడు. బట్టల మూటతో రోడ్డు పక్క నిల్చున్నాడు.సత్తుపల్లి నుండి జంగారెడ్డిగూడెం వైపు వెళ్ళుతున్న బొగ్గు లారీ ఢీకొంది. ప్రమాదంలో సత్యనారాయణ అక్కడిక్కడే మృతి చెందాడు. ఎస్సై శివరామకృష్ణ పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ అనుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే కేసులు తప్పవు

పినపాక : ఎన్నికల నియమావళి ప్రకారం సాయంత్రం 4 గంటలకు ప్రచారం మైకులన్ని మూగబోయాయి. ఈ నేపథ్యంలో ఈ-బయ్యారం సీఐ శివప్రసాద్ మాట్లాడుతూ.. మంగళవారం సాయంత్రం 4గంటల వరకే నేతలు ప్రచారం చేయడానికి సమయం ఉందన్నారు. ఆ తర్వాత ర్యాలీలు, సభలు, రోడ్ షోలు నిర్వహించకూడదన్నారు. ఎన్నికలకు సంబంధించి బహిరంగ హామీలు ఇవ్వకూడదని, నేతలు నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఈసీ హెచ్చరికల నేపథ్యంలో కేసులు నమోదు చేస్తామన్నారు. 144 సెక్షన్ అమల్లోకి రానుండటంతో నలుగురు కంటే ఎక్కువమంది ఒకేచోట ఉండకూడదని సూచించారు.

గులాబీ దండుతో దద్దరిల్లిన గూడెం

భారీ ద్విచక్రల ర్యాలీ... గులాబీ జెండాలతో కలకల

నవతెలంగాణ-కొత్తగూడెం





ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మంగళవారం ముగిసింది. మంగళవారం చివరి రోజు కావడంతో కొత్తగూడెం బిఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రావిచంద్రల ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ నియోజకవర్గంలోని విద్యానగర్ కాలనీ బైపాస్ క్రాస్ రోడ్డు వద్ద నుంచి ఈ భారీ ర్యాలీ ప్రారంభమైంది. యువకులు గులాబీ జెండాలు ధరించిన బైక్లపై ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ విద్యానగర్ కాలనీ, పోస్ట్ ఆఫీస్, సూపర్ బజార్ సెంటర్, గణేష్ టెంపుల్, లక్ష్మీదేవిపల్లి మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్, నవభారత్ పాల్వంచ, పెద్దమ్మ గుడి వరకు సాగింది. ఈ ర్యాలీ సందర్భంగా నియోజకవర్గంలోని 21వ జాతీయ రహదారి గులాబీ దండుతో దద్దరిల్లింది. నియోజకవర్గంలోని ప్రధాన రహదారి మొత్తం గులాబీ జెండాలతో గులాబీ మాయమైంది. ప్రధాన సెంటర్లలో గులాబీ శ్రేణుల నృత్యాలు డప్పు వాయిద్యాలతో సందడి వాతావరణం నెలకొంది. ప్రచార ముగింపు చివరి రోజు ఎక్కడ చూసినా గులాబీ కండువాళ్ళ జెండాలు దర్శనమిచ్చాయి. ర్యాలీ సందర్భంగా ప్రధాన సెంటర్ లతోపాటు రహదారి పొడవున వనమా ప్రజలకు, అభిమానులు అభివాదం చేయడంతో పాటు పూలు చల్లుతూ స్వాగతం పలికారు.

ర్యాలీలో బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు ప్రచారరథంపై ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. కొత్తగూడెం నియోజకవర్గం అంతా కూడా గులాబీమయమైందని, కళకళలాడుతున్నదని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు ఎడవల్లి కృష్ణ, మానవతారాయ్, మునిసిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మీ, జేవీస్ చౌదరి, ఎడవల్లి నవీన్ పాల్గొన్నారు.